# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 187 , ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం -02 - నవంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


# రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తా: కేటీఆర్



- 'ఆస్క్ కేటీఆర్' క్యాంపెయిన్‌లో యూజర్లు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం
- కేటీఅర్ ఖచ్చితంగా తన పాదయాత్ర ఉంటుందని వెల్లడి
- నాలుగేండ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం పోవడం ఖాయం
- అబద్ధపు హామీల మీద ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నుంచి ఇంతకంటే గొప్ప పరిపాలన ఆశించలేం
- మూసీ బ్యూటిఫికేషన్‌కి తాము వ్యతిరేకం కాదు
- నూతన సంవత్సరం తర్వాత ఆయన నుంచి మరిన్ని కార్యక్రమాలను చూస్తాం

హైదరాబాద్: పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాద యాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ (కేటీఆర్) అన్నారు. ఎక్స్ వేదిగా నిర్వహించిన 'ఆస్క్ కేటీఆర్' క్యాంపెయిన్‌లో యూజర్లు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. దేశంలోని అనేక పార్టీల నేతలు ప్రభుత్వాల వైఫల్యాలను ఎండ గట్టడంతోపాటు, మిగతా..2లో

ప్రస్తుతం తమ విధులు మరిచి, చట్ట విరుద్ధంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపైన రెచ్చిపోతున్న పోలీస్ అధికారులను గుర్తుపెట్టుకుంటామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

2లో

## ముడిచమురు ఎగుమతిలో భారత్ ముందంజ



- శుద్ధి చేసిన ముడి చమురు ఎగుమతిలో సౌదీ అరేబియాను వెనక్కి నెట్టిన భారత్
- భారీ తగ్గింపుతో భారత్‌కు ముడి చమురును అందిస్తున్న రష్యా
- గత ఆర్థిక సంవత్సరంలో రష్యాకు కీలక మార్కెట్‌గా భారత్

ఢిల్లీ :యూరప్‌కు అతి పెద్ద ముడి చమురు సరఫ రాదారుగా భారత్ నిలిచింది. దీంతో సౌదీ అరేబియా వెనక్కు వెళ్లిపోయింది. కెప్లర్ నివేదిక ప్రకారం .. యూరోపియన్ యూనియన్ దేశాలకు

## మరోసారి కాళేశ్వరం కమిషన్ గడువును పొడిగింపు!

హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగా నిర్మించిన మేడి గడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారే జీలకు సంబంధించిన అవక`తవ కలపై న్యాయ విచారణకు ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును ప్రభుత్వం మరో సారి పొడిగించే అవకాశం కనివి స్తున్నది. ఈ కమిషన్ ప్రస్తుత గడువు నేటితో ముగియ నుండటం తో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.



## రెచ్చిపోయిన హెజ్బొల్లా - ఇజ్రాయెల్‌కు భారీగా ప్రాణనష్టం




ఢిల్లీ :: వరుస దాడులతో కంటి మీద కునుకు లేకుండా చేస్తోన్న ఇజ్రాయెల్‌పై లెబనాన్‌కు చెందిన మిలిటెంట్ గ్రూప్ హెజ్బొల్లా.. ప్రతీకారానికి దిగింది. భారీ దాడులకు పాల్పడింది. రాకెట్లను సంధించింది. ఈ ఘటనలో ఏడుమంది ఇజ్రాయెల్ పౌరులు దుర్మరణం పాలయ్యారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. కిందటి నెల ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హెజ్బొల్లా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ చీఫ్ మిగతా..2లో

## లేహ్ లో అనలాగ్ మిషన్ ప్రారంభం



- భారత చరిత్రలో ఇదో మైలురాయిగా నిలవనుంది
- మరో గ్రహంలో పరిస్థితులు ఎలా ఉంటాయో అలాగే ఉంటాయి
- బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు ఇస్రో సన్నాహాలు

## నిషేధాన్ని ధిక్కరించి బాణసంచా కాల్చిన ఢిల్లీ వాసులు.. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ రికార్డు



- ఢిల్లీ వ్యాప్తంగా దీపావళి పండుగ
- రాజధానిపై దుప్పటిలా పరుచుకున్న కాలుష్యం
- ఒక్కసారిగా పెరిగిపోయిన కాలుష్య స్థాయిలు
- పలు ప్రాంతాల్లో 359 దాటేసిన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్

## సంక్రాంతిలోపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం : ఏపీ మంత్రి జనార్దన్ రెడ్డి



- సూపర్ సిక్స్‌లో భాగంగా పెన్షన్లు పెంచామని, దీపం పథకం ప్రారంభిస్తున్నామని వెల్లడి
- తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని జగన్‌కు మాట్లాడే అర్హత లేదన్న మంత్రి
- కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు ఉందని వ్యాఖ్య

# ఉత్తరాంధ్రను చుట్టేయనున్న చంద్రబాబు

- బాబు ఉత్తరాంధ్రాలో అత్యంత వెనకబడిన జిల్లాను ఎంచుకున్నారు
- ఈ ఆ పథకం ద్వారా ఏపీలోని పేద మహిళలకు న్యాయం జరుగుతుందని బాబు
- సంక్షేమానికి శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధికి విజయనగరం జిల్లాను బాబు ఎంచుకున్నారు
- భాగంగా విజన్-2047 డాక్యుమెంట్ తయారీకి సంబంధించి వివిధ భాగస్వాము లతో ముఖ్యమంత్రి సమావేశం
- రాష్ట్రవ్యాప్తంగా 826 కోట్ల రూపాయాల్తో కూటమి ప్రభుత్వం రహదారి మరమ్మతు పనుల



అమరావతి : ముఖ్యమంత్రి అయిన తరువాత దా దాపు అయిదు నెలలు దగ్గర పడుతున్న నేపథ్యంలో చంద్రబాబు ఉత్తరాంధ్రా పర్యటనను పెట్టుకున్నారు. ఆయన నవంబర్ 1,నవంబర్ 2 తేదీలలో

2లో

## సర్వే వివరాలతోనే పథకాలు.. ఇంటింటి సర్వేపై పొన్నం కీలక వ్యాఖ్యలు



- ఈ నెల 6వ తేదీ నుంచి చేపట్టబోయే ఇంటింటికి సమగ్ర సర్వే
- రాష్ట్ర ప్రజలంతా సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి
- నవంబర్ 6వ తేదీ నుంచి 85 వేల మంది ఎన్యూమరేటర్లు ప్రజల వద్ద నుంచి సమాచారం సేకరించనున్నట్లు మంత్రి

2లో

## బడ్జెట్ ప్రణాళిక లేకుండా హామీలు ఇవ్వొద్దు: గ్యారెంటీలపై ఖర్గే కీలక వ్యాఖ్యలు



- బడ్జెట్ ప్రణాళిక లేకుండా గ్యారెంటీలు ఇస్తే ఆర్థిక సవాళ్లకు దారి తీస్తుందని హెచ్చరిక
- హామీలను అమలు చేయకుంటే పార్టీ ప్రతిష్ఠ దెబ్బతింటుందన్న ఖర్గే
- ప్రణాళికలేని హామీలతో వివిధ వర్గాలపై భారం పడుతుందని వ్యాఖ్య



## చిట్టినాయుడు డైవర్షన్ పాలిటిక్స్‌తో బిజీగా ఉన్నాడు: కేటీఆర్

- రైతులు పొలాల్లో కన్నీరు పెడుతున్నారన్న కేటీఆర్
- కాంగ్రెస్ దళారి ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని మండిపాటు
- అకాల వర్షాలకు కల్లాలల్లో, మార్కెట్ యార్డలలో ధాన్యం తడిసిందన్న కేటీఆర్

ఓ వైపు రైతులు పొలాల్లో కన్నీరు పెడుతుంటే తెలంగాణ సీఎం చిట్టినాయుడు మాత్రం రోత పుట్టించే కూతలతో... డైవర్షన్ పాలిటిక్స్‌తో బిజీబిజీగా ఉన్నాడని మిగతా..2లో

2లో

# పార్టీ విధానమే ప్రభుత్వ విధానం: రేవంత్ రెడ్డి

- నాయకులు బాధ్యతగా పనిచేస్తే.. పనికి తగ్గ ఫలితం ఎందుకు రాదని ఆయన ప్రశ్నించారు.
- ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఇచ్చిన హామీని నెరవేర్చి తీరుతుండి
- ప్రస్తుతం బీఆర్ ఎస్ పార్టీ నుంచి రైతు బంధు వ్యవహారంపై రేవంత్ సర్కారుపై ఒత్తిడి
- ఎన్నో దశాబ్దాల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చి సోనియా గాంధీ మాట నిలబెట్టుకున్నా
- నవంబరు పూర్తయ్యే నాటికి కుల గణనను పూర్తి చేసి తీరతామని రేవంత్



హైదరాబాద్ పార్టీ విధానమే ప్రభుత్వ విధా నమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ ఇచ్చిన మాటకు.. ప్రభుత్వం తప్పకుండా నిలబడుతుందన్నారు.

## ముడిచమురు ఎగుమతిలో భారత్ ముందంజ

మొదటి పేజి తరువాయి

భారతీయ రిఫైనరీల నుంచి శుద్ధి చేసిన ముడి చమురు ఎగుమతిలో గణనీయంగా పెరుగుదల నమోదైంది. యూరోపియన్ దేశాలకు భారత్ ప్రతి రోజూ 3.60 లక్షల బ్యారెల్స్ శుద్ధి చేసిన ముడి చమురు ఎగుమతి చేసింది. రాబోయే సంవత్సరం ఏప్రిల్ నాటికి ఎగుమతులు 20 లక్షల బ్యారెల్స్‌ను దాటుతుందని మార్కెట్ వర్గాల అంచనా. రష్యా %-% ఉక్రెయిన్ యుద్ధ సమయంలో యూరప్‌కు భారత్ రోజుకు 1.54 లక్షల బ్యారెల్స్ శుద్ధి చేసిన చమురు ఎగుమతి చేసింది. యుద్ధం ప్రారంభమైన తర్వాత 2 లక్షల బ్యారెల్స్‌కు పెరిగింది. 2023 ఆర్థిక సంవత్సరంలో రష్యాకు భారత్ కీలక మార్కెట్‌గా మారింది. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో పలు దేశాలు రష్యాపై ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రష్యా భారీ తగ్గింపుతో ముడి చమురును భారత్‌కు అందించింది. పలు దేశాల నుండి విమర్శలు వచ్చినప్పటికీ రష్యా నుంచే భారత్ ముడి చమురును దిగుమతి చేసుకుంటోంది. రష్యా నుంచి 3.35 బిలియన్లు, సౌదీ నుంచి 2.30 బిలియన్లు, ఇరాక్ నుంచి 2.03 బిలియన్ డాలర్ల ముడి చమురును భారత్ దిగుమతి చేసుకుంటుంది. దీంతో భారతీయ రిఫైనరీలు హైక్వాలిటీ పెట్రోల్, డీజిల్ ఇతర శుద్ధి చేసిన ఉత్పత్తులతో సరఫరా గణనీయంగా పెరిగింది. ఈ కారణంగా సౌదీ ఆరిబియాను కాదని భారత్ వైపు దృష్టి సారిస్తున్నాయి.

## మరోసారి కాళేశ్వరం కమిషన్ గడువును పొడిగింపు!

మొదటి పేజి తరువాయి

ఇందుకు సంబంధించిన దస్త్రం ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉందని, మరో రెండు నెలల పొడిగిస్తూ నేడో రేపో ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ కానున్నట్లు తెలుస్తున్నది. ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు ఎక్స్‌డెంట్ చేయనున్నట్లు సమాచారం.

కీలక దశలో విచారణ:

కాళేశ్వరం అంశంలో జరిగిన అవకతవకలపై వంద రోజుల్లో నివేదిక ఇవ్వాలని జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ అప్పట్లో నియామక ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. అయితే కమిషన్ ఏర్పాటు చేసిన సమయంలో ఇచ్చిన మొదటి వంద రోజుల గడువు ఈ ఏడాది జూన్ నెలాఖరుతో పూర్తయింది. కానీ విచారించాల్సిన అధికారులు ఎక్కువ మంది ఉండటంతో విచారణ పూర్తి కాలేదు. దాంతో ప్రభుత్వం గడువును ఆగస్టు 31 వరకు పొడిగించింది. ఈ క్రమంలో టెక్నికల్ నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ రిపోర్టులు ఆలస్యం కావడంతో మరో రెండు నెలలను పొడిగించింది. ఆ గడువు నేటితో ముగియనున్నది. ఈ క్రమంలో ఇప్పటికే పలువురు ఐఏఎస్‌లను ఓపెన్ కోర్టులో విచారిస్తున్న తరుణంలో విచారణ కీలక దశకు చేరుకున్నది. దీంతో కమిషన్ గడువును మరోసారి పొడిగించాల్సిన అవసరం ఉన్నందున ప్రభుత్వం పెంపు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## రెచ్చిపోయిన హెజ్బొల్లా - ఇజ్రాయెల్‌కు భారీగా ప్రాణనష్టం

మొదటి పేజి తరువాయి

హషెమ్ షఫియొద్దీన్ దుర్మరణం పాలైన విషయం తెలిసిందే. లెబనాన్ రాజధాని బీరుట్‌లో గల హెజ్బొల్లా ఇంటెలిజెన్స్ ప్రధాన కార్యాలయంపై సాగించిన డ్రోన్ దాడుల్లో ఆయన హతం అయ్యారు. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ అధికారికంగా ప్రకటించింది. ఈ నెల 4వ తేదీన బీరుట్ దక్షిణ ప్రాంతంపై నిర్వహించిన దాడుల్లో షఫియొద్దీన్ మరణించినట్లు వెల్లడించింది. అప్పటి దాడుల్లో షఫియొద్దీన్‌తో పాటు హెజ్బొల్లా ఇంటెలిజెన్స్ కమాండర్ హుస్సేన్ అలీ హాజీమా కూడా మృతిచెందినట్లు నిర్ధారించింది. ఇది హెజ్బొల్లా మిలిటెంట్ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపినట్టయిందని వ్యాఖ్యానించింది. ఈ పరిణామాల మధ్య ఇజ్రాయెల్‌పై భీకర దాడులకు దిగింది హెజ్బొల్లా. ఆ దేశ ఉత్తర ప్రాంతంపై విరుచుకుపడింది. జనావాసాలను సైతం లెక్క చేయలేదు. మెటులా, హైఫా ప్రాంతాలపై భారీగా రాకెట్లను సంధించింది. ఈ ఘటనల్లో ఏడుమంది దుర్మరణం పాలయ్యారు. వారిలో ఇద్దరు ఇజ్రాయెల్ పౌరులు కాగా మిగిలిన ముగ్గురు విదేశీయులు. లెబనాన్ సరిహద్దులకు ఆనుకుని ఉంటుంది మెటులా. ఆపిల్‌ను పెద్ద ఎత్తున పండిస్తారిక్కడ. ఇక్కడి వ్యవసాయ క్షేత్రాలపై హెజ్బొల్లా పెద్ద ఎత్తున రాకెట్లతో దాడి చేసింది. ఈ ఘటనలో పొలాల్లో పని చేస్తోన్న అయిదుమంది మరణించారు. పంటపొలాలు భారీగా ధ్వంసం అయ్యాయి. దీని తరువాత హైఫాపై దాడులను చేపట్టింది. ఇక్కడి ప్రధాన నగరం కిర్యాట్ అటపై బాంబుల వర్షాన్ని కురిపించింది. ఈ ఘటనలో ఇద్దరు మరణించారు. మరికొందరు గాయపడ్డారు. 61 వేల మందికి పైగా జనాభా గల కిర్యాట్ అట సిటీలో భారీగా ఆస్తినష్టం సంభవించింది.ఈ దాడులపై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ ఘాటుగా స్పందించింది. అమాయక ప్రజలను హెజ్బొల్లా మిలిటెంట్లు పొట్టన పెట్టుకున్నారని ఆరోపించింది. దీనికి తగిన మూల్యాన్ని చెల్లించుకోక తప్పదనీ హెచ్చరించింది. హెజ్బొల్లాకు చెందిన రద్వాన్ ఫోర్సెస్, సిరియాలోని అల్-ఖుసైర్‌కు చెందిన మ్యునీషియన్స్ యూనిట్ ఈ దాడులు చేసిందని నిర్ధారించింది.

## లేహ్ లో అనలాగ్ మిషన్ ప్రారంభం

ఢిల్లీ :: భారత అంతరిక్ష సంస్థ ఇస్రో .. తొలి అనలాగ్ స్పేస్ మిషన్‌ను లడఖ్ లేహ్‌లో ప్రారంభించింది. భారత చరిత్రలో ఇదో మైలురాయిగా నిలవనుంది. హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్, ఆకా స్పేస్ స్టూడియో, లడఖ్ విశ్వవిద్యాలయం, ఐఐటీ బాంబే , లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సహకారంతో ఈ మిషన్ చేపట్టింది. మిషన్‌లో భాగంగా ఇస్రో లేహ్‌లో ఓ స్పేస్‌ను సృష్టిస్తుంది. ఇందులో మరో గ్రహంలో పరిస్థితులు ఎలా ఉంటాయో అలాగే ఉంటాయి. దాంతో భూమికి దూరంగా ఉన్న ప్రదేశాల్లోని బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు ఇస్రో సన్నాహాలు చేయనున్నది.

గగన్ యాన్

భారతీయ వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో ఉన్న గగన్‌యాన్ మిషన్ ని భారత్ ప్రారంభించింది. ఈ మిషన్ లో భాగంగా తొలిసారిగా ఆస్ట్రోనాట్స్ ని స్పేస్ లోకి పంపనుంది. కాగా.. ఈ పరిస్థితుల్లో అనలాగ్ మిషన్ కీలకంగా మారనున్నది. లడఖ్‌లోని వాతావరణ పరిస్థితులు కొంత వరకు చంద్రుడు, మార్స్ పరిస్థితులను పోలి ఉంటాయి. చల్లని, పొడి వాతావరణం, ఎక్కువ ఎత్తు ఉండడంతో ఇక్కడి నుంచి దీర్ఘకాలిక అంతరిక్ష మిషన్ల కోసం సన్నాహాలకు ఉపయోగకరంగా మారనుంది. అనలాగ్ మిషన్‌లో పాల్గొనేవారంతా ఇతర గ్రహాలు, స్పేస్‌షిప్‌ల్లో ఉండే పరిస్థితులు అనుభవిస్తారు. భవిష్యత్‌లో ఇక్కడే అంతరిక్ష యాత్రకు సిద్ధం కానున్నారు. నిర్వహణ, మానసిక స్థితిని సైతం శాస్త్రవేత్తలు పర్యవేక్షించనున్నారు.

## నిషేధాన్ని ధిక్కరించి బాణసంచా కాల్చిన ఢిల్లీ వాసులు.. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ రికార్డు

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీ శుక్రవారం ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా ముద్ర వేసుకుంది. దీపావళి సందర్భంగా గత రాత్రి ఢిల్లీ వ్యాప్తంగా పేలిన బాణసంచాతో ఢిల్లీలో కాలుష్యం భయంకరంగా పెరిగిపోయింది. బాణసంచా కాల్చడంపై నిషేధం ఉన్నప్పటికీ ఎవ్వరూ లెక్క చేయలేదు. ఫలితంగా ఢిల్లీపై కాలుష్యం దుప్పటిలా పరుచుకుంది. దీంతో ఈ ఉదయం ఆరు గంటల సమయానికి ఢిల్లీలో గాలి నాణ్యత ఇండెక్స్ (ఏక్యూఐ) రికార్డు స్థాయిలో 359 దాటేసింది. ఢిల్లీలోని పలు ప్రాంతాలతోపాటు ఈస్ట్, వెస్ట్ ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ప్రజలు బాణసంచా కాల్చి పండుగ జరుపుకొన్నారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (సీపీసీబీ) గణాంకాల ప్రకారం ఈ ఉదయం ఆరు గంటల సమయానికి బురారి క్రాసింగ్‌లో 394, జహంగీర్‌పురిలో 387, అర్కే పురంలో 395, రోహిణి (385), అశోక్ విహార్‌లో 384, ద్వారకా సెక్టార్ 8లో 375, ఐజీఐ ఎయిర్‌పోర్ట్‌లో 375, మందిర్ మార్గ్‌లో 369, పంజాబీ బాఘ్‌లో 391, ఆనంద్ విహార్‌లో 395, సిరి ఫోర్ట్‌లో 373, సోనియా విహార్‌లో 392గా గాలి నాణ్యత నమోదైంది. ఎయిర్ క్వాలిటీలో ఇది అంత్యంత నాసిరకం. రాత్రి ఒంటి గంట తర్వాత గాలిలో నాణ్యత క్రమంగా తగ్గిపోయింది. ఢిల్లీ వాసులు నిషేధాన్ని పక్కనపెట్టి బాణసంచా కాల్చడంతో అనేక ప్రాంతాల్లో 2.5గా ఉన్న స్థాయిలు ఆ తర్వాత క్యూబిక్ మీటర్‌కు 900 మైక్రోగ్రాములు వరకు పెరిగింది. ఇది ఆమోదయోగ్యమైన పరిమితి కంటే 15 రెట్లు ఎక్కువ.

## సంక్రాంతిలోపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం: ఏపీ మంత్రి జనార్ధన్ రెడ్డి




అమరావతి : ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. సంక్రాంతి పండుగలోపు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పిస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఇప్పటికే పెన్షన్లను పెం చామని, ఈరోజు నుంచి దీపం పథకం ప్రారంభిస్తున్నామని వెల్లడి ంచారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కూడా కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచేందుకు ఎన్నో పరిశ్రమలు తీసుకువస్తున్నామన్నారు.

### జగన్‌పై ఆగ్రహం

వైసీపీ అధినేత జగన్‌పై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తల్లికి, సొంత చెల్లికి న్యాయం చేయలేని జగన్‌కు తమ ప్రభుత్వంపై పోరాడే నైతిక హక్కు లేదన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఆయనకు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదన్నారు. ఇక ఆయన మాటలు జగన్ ఏం నమ్ముతారన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు ఉందని వ్యాఖ్యానించారు. రెండు రోజులు ఏపీలో, ఐదు రోజులు బెంగళూరు ప్యాలెస్‌లో ఉండే జగన్‌కు ప్రజల గురించి ఏం తెలుస్తుందని ఎద్దేవా చేశారు. ఆయన ఏదేదో ఊహించుకొని మాట్లాడుతున్నారని విమర్శించారు.

# రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తా: కేటీఆర్

మొదటి పేజి తరువాయి



పార్టీలను బలోపేతం చేసేందుకు పార్టీ అధ్యక్షులు పాదయాత్రలు చేస్తున్నారు, మీరెప్పుడు చేస్తారని అడిగారు. దీనికి స్పందించిన కేటీఆర్ ఖచ్చితంగా తన పాదయాత్ర ఉంటుందని వెల్లడించారు.

దాదాపు గంటన్నపాటు సాగిన ఈ సంభాషణలో కేటీఆర్ అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.

తెలంగాణకు శాపం కాంగ్రెస్:- కాంగ్రెస్ పాలన తెలంగాణకు ఒక శాపంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే ఉద్దేశం ఏమాత్రం లేదు. అందుకే అబద్ధాలు, అసత్యాల మీద సమయం గడుపుతూ ప్రజలను మోసం చేస్తున్నది. గత పది నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఒక్క మంచి కూడా గుర్తుకు రావడం లేదు. అబద్ధపు హామీల మీద ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నుంచి ఇంతకంటే గొప్ప పరిపాలన ఆశించలేం. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ వేధింపులను ప్రారంభించింది. అయితే వీటికి భయపడేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. సన్నవడ్లకు కూడా బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ హామీ బోగస్‌గా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లు వేసి మద్దతు ధర లేక రైతుబంధు లేక నష్టపోతున్న రైతన్నల తరపున పోరాడుతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పాలన ఫ్రమ్ ఢిల్లీ, టూ ఢిల్లీ, ఫర్ డీల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు.

తెలంగాణ కోలుకోవడం అసాధ్యం :- నాలుగేండ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం పోవడం ఖాయమని కేటీఆర్ అన్నారు. అయితే కొత్త ప్రభుత్వానికి ప్రస్తుత సర్కార్ చేసిన నష్టం నుంచి తెరుకొని ముందుకు తీసుకుపోవడం అతిపెద్ద సవాలుగా మారుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక ప్రగతి పూర్తిగా పతనమైందని చెప్పారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం వెనక్కి పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆదాయ వనరులు నుంచి మొదలు వ్యవసాయ రంగం, అన్ని రంగాలు తిరోగమనంలో ఉన్నాయన్నారు. నిరుద్యోగిత పెరిగిందన్నారు. తెలంగాణ నుంచి అనేక కంపెనీలు వెనక్కి వెళ్లిపోతున్నాయని చెప్పారు. ఈ అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రణాళికలు ఉన్నాయో ఎవరికీ తెలియడం లేదన్నారు. కాంగ్రెస్ పాలన వలన జరుగుతున్న నష్టాన్ని పూడ్చుకోవడం అప్పుడప్పుడే సాధ్యం కాదు అన్నారు.

ప్రజల పక్షాన కొట్లాడటమే.. :- ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్ష బాధ్యతలు నిర్వహించడం పైన ప్రధానంగా దృష్టి సారించామని తెలిపిన కేటీఆర్, ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుతో పాటు తీసుకున్న నిర్ణయాలలో పారదర్శకత పైన ప్రజల తరపున కొట్లాడుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల అప్పుడే బలమైన ప్రజా వ్యతిరేకత ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీని రాజ్యాంగబద్ధంగా మార్చే అవకాశం ఉన్నదా అని ఒకరు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మరో నాలుగు సంవత్సరాలు వేచి ఉండాల్సిందే అన్నారు. అయితే ప్రజలు ఐదు సంవత్సరాల కోసం కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు కాబట్టి దాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి ఐదేండ్లు పూర్తికాలం పదవిలో ఉంటారా లేదా ఓటుకు నోటు కేసు వల్ల బీజేపీకి వెళ్తాడా అని ఒకరు అడిగిన ప్రశ్నకు సమాధానంగా రాజకీయాల్లో ఏదైనా జరుగుతుందని, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ చరిత్ర చూస్తే ఎప్పుడు ఎలాంటి పరిణామైనా జరగవచ్చని చెప్పారు.

రాజకీయాల్లోకి కుటుంబాలను లాగడం నీచం :- తాము అధికారంలో ఉన్న పదేండ్లలో ఏనాడూ ఇతరుల కుటుంబ సభ్యులను రాజకీయ అంశాల్లోకి లాగలేదు. దాదాపు రెండు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో కుటుంబ సభ్యులను అవహేళన చేసి మాట్లాడినప్పుడు, రాజకీయాలు వదిలేయాలన్నంత భావోద్వేగానికి గురైన విషయాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. కేవలం రాజకీయాల కోసం ఇతరుల కుటుంబ సభ్యులను ఎందుకు లాగుతారో అర్థంకాదని, ఈ విషయం తనకు అత్యంత బాధ కలిగిస్తుందన్నారు. నీచమైన రాజకీయాల కోసం తన కుటుంబాన్ని లాగుతున్న ముఖ్యమంత్రి పైన, ఆయన వందిమాగదుల పైన ప్రజల మద్దతుతో పోరాటం చేస్తానని చెప్పారు.

మూసీ, హైడ్రా పై.. :- చెరువుల సంరక్షణ పేరుతో ప్రభుత్వం పేపర్ మీద గొప్పలు చెబుతున్నప్పటికీ అసలైన ఎజెండా అవినీతి మాత్రమే. మూసీ బ్యూటిఫికేషన్‌కి తాము వ్యతిరేకం కాదు. కానీ మూసీ లూటిఫికేషన్‌కి వ్యతిరేకం. మూసీ ప్రక్షాళణ దేశంలోనే అతిపెద్ద అవినీతి స్కాం అవుతుంది. హైడ్రా కేవలం కొందరిని మాత్రమే లక్ష్యంగా చేసుకొని పనిచేస్తుంది. ఇప్పటిదాకా ఒక్క పెద్ద బిల్డర్‌ని కూడా హైడ్రా ముట్టుకోలేదు. కేవలం పేదలను మధ్యతరగతి ప్రజలను మాత్రమే నిర్ధయగా దోచుకున్నది.


సోషల్ మీడియా వారియర్లు గొప్పగా పనిచేస్తున్నారు.. :- ఎన్నికల్లో ఓటమి తర్వాత సామాజిక మాధ్యమాల్లో పార్టీ మద్దతుదారులు ప్రపంచవ్యాప్తంగా బాగా యాక్టివ్‌గా మారారు. ఈ అంశంలో పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు అనేక అంశాలను చర్చించాం. పార్టీ తరపున ఏం ఆశించకుండానే అద్భుతంగా పనిచేస్తున్నారని, వారి మద్దతును పార్టీకీ సోషల్ మీడియా వారియర్లు అందిస్తున్నారు. ఇంత బలమైన సోషల్ మీడియా బృందాన్ని కలిగినందుకు సంతోషంగా ఉంది. త్వరలోనే ఒక విస్తృత సమావేశాన్ని ఏర్పాటు చేస్తాం. తెలంగాణకు వ్యతిరేకంగా, కాంగ్రెస్‌కు మద్దతుగా వ్యవహరిస్తున్న ప్రధాన స్రవంతి మీడియాకు ప్రత్యామ్నాయం సోషల్ మీడియా మాత్రమే.

కేసీఆర్ ఆరోగ్యం, రాజకీయాలపై.. :- రాష్ట్రం ఉన్నన్ని రోజులు, తెలంగాణ పదం ఉన్నన్ని రోజులు కేసీఆర్ పేరు నిలిచే ఉంటుందన్నారు. కేసీఆర్ సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉన్నారని, ఆయన పార్టీని, తమ నాయకులందరికీ ఎప్పటికప్పుడు ఆయా అంశాల పైన మార్గదర్శనం చేస్తున్నారని తెలిపారు. బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుడిగా కొత్తగా ఎన్నికైన ఈ ప్రభుత్వానికి ఇచ్చిన 420 హామీలు అమలు చేసేందుకు సరిపడా సమయం ఇచ్చారన్నారు. నూతన సంవత్సరం తర్వాత ఆయన నుంచి మరిన్ని కార్యక్రమాలను చూస్తామన్నారు.

పోలీసు వేధింపులపై హెచ్చరిక.. :- ప్రస్తుతం తమ విధులు మరిచి, చట్ట విరుద్ధంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపైన రెచ్చిపోతున్న పోలీస్ అధికారులను గుర్తుపెట్టుకుంటామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలో రాజకీయ వేధింపుల విషయంలో ప్రభుత్వ అధినేతలను ప్రసన్నం చేసుకునే పనుల్లో కొంతమంది పోలీసు అధికారులు బిజీగా ఉండటంతో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించి పోయాయని చెప్పారు. రాష్ట్రానికి పూర్తిస్థాయి హోంమంత్రి అవసరం ఉందన్నారు. తాము 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించమని తెలిపారు. మతపరమైన హింస వాంఛనీయం కాదన్నారు. హైదరాబాద్ లాంటి మెట్రోపాలిటన్ నగరంలో నెల రోజులపాటు ఎలాంటి కారణం లేకుండా 144 సెక్షన్ విధించడం షాక్‌కు గురి చేసిందన్నారు. ఏదో అత్యంత కీలకమైన అంశం సరిగా లేకుంటేనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటుందని కేటీఆర్ అన్నారు.

# ఉత్తరాంధ్రాను చుట్టేయనున్న చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



ఉత్తరాంధ్రా పర్యటన చేపట్టారు. ముఖ్యమంత్రిగా ఆయన విశాఖ ఒకటి రెండు సార్లు వచ్చి వెళ్లారు. కానీ ఆయన విజయనగరం శ్రీకాకుళం జిల్లాలు అసలు వెళ్లలేదు కానీ ఈసారి మాత్రం ఆయన మూడు ఉమ్మడి జిల్లాలలో తన పర్యటనను పెట్టుకున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి షెడ్యూల్ ఖరారు అయింది. చంద్రబాబు ఉచిత గ్యాస్ పథకాన్ని నవంబర్ 1న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ప్రారంభించారు. ఈ ఆ పథకం ద్వారా ఏపీలోని పేద మహిళలకు న్యాయం జరుగుతుందని బాబు గట్టిగా చెప్పనున్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మరో భారీ హామీని అమలు చేయడానికి బాబు ఉత్తరాంధ్రాలో అత్యంత వెనకబడిన జిల్లాను ఎంచుకున్నారు. అక్కడ నుంచి బాబు ఏపీలోని మహిళలకు సందేశం ఇవ్వనున్నారు ఈ కార్యక్రమం తరువాగ్త బాబు విజయనగరం జిల్లా పర్యటన 2వ తేదీన షెడ్యూల్ చేయబడింది. నవంబరు 2న చంద్రబాబు విజయనగరం జిల్లాలోని గజపతినగరం మండలం పురిటిపెంటకు . పురిటిపెంట పర్యటనలో చంద్రబాబు రోడ్డుపై గుంతలు పూడ్చే పనుల్లో పాల్గొంటారు. రాష్ట్రవ్యాప్తంగా 826 కోట్ల రూపాయాల్తో కూటమి ప్రభుత్వం రహదారి మరమ్మతు పనులు చేపడుతున్న క్రమంలో దానిని చంద్రబాబు విజయనగరం జిల్లాలో ప్రారంభిస్తారు . అంటే సంక్షేమానికి శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధికి విజయనగరం జిల్లాను బాబు ఎంచుకున్నారని అంటున్నారు. ఇక విజయనగరం పర్యటన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ వెళ్లనున్నారు. నవంబరు 2వ తేదీన చంద్రబాబు విశాఖ కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో కీలకమైన సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో భాగంగా విజన్-2047 డాక్యుమెంట్ తయారీకి సంబంధించి వివిధ భాగస్వాములతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. మొత్తం మీద చూసినపుడు మూడు జిల్లాలలోనూ బాబు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను జనంలోకి బలంగా పంపడమే కాకుండా మరో పాతికేళ్లలో ఏపీ నంబర్ వన్ స్టేట్ గా చేసేందుకు విజన్ 2047 కార్యక్రమాన్ని రూపొందించారు. దాని మీద ఆయన సమీక్ష చేపట్టి విశాఖ నుంచి ఏపీకి మరో కీలక సందేశం పంపిస్తారు అని అంటున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఉత్తరాంధ్రా జిల్లాలు టీడీపీ కూటమికి నూటికి తొంబై తొమ్మిది శాతం సీట్లు ఇచ్చి భారీ విజయాన్ని అందించాయి. దాంతో ఉత్తరాంధ్రా జిల్లాలలో పట్టుని కొనసాగించేందుకు టీడీపీ గట్టి ప్రయత్నాలు చేస్తోంది. దానిలో భాగంగానే ఆయన ఉత్తరాంధ్రా జిల్లాలో రెండు రోజుల బిజీ పర్యటనను ప్రకటించారు.

## సర్వే వివరాలతోనే పథకాలు.. ఇంటింటి సర్వేపై పొన్నం కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 6వ తేదీ నుంచి చేపట్టబోయే ఇంటింటికి సమగ్ర సర్వే (సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కులాల సర్వే) కు రాష్ట్ర ప్రజలంతా సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో రాహుల్ గాంధీ మాట మేరకు ఈ జరుగుతున్న ఈ సర్వేను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఈ సర్వే రాబోయే కాలంలో అన్ని రకాల పథకాలను లబ్ధిదారులకు అందించేందుకు ఒక మెగా హెల్త్ చెకప్ మాదిరిగా ఉపయోగపడుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఈ సర్వేలో సమాచారం సేకరిస్తున్నవారు, సమాచారం తెలుపుతున్నవారు ప్రతి తెలంగాణ బిడ్డ ఈ సర్వేలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ మేరకు శు క్రవారం ఆయన తెలంగాణ ప్రజలకు బహిరంగ లేఖను రాశారు.

85 వేల మంది ఎన్యూమరేటర్లు..

నవంబర్ 6వ తేదీ నుంచి 85 వేల మంది ఎన్యూమరేటర్లు ప్రజల వద్ద నుంచి సమాచారం సేకరించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి 10 మంది ఎన్యూమరేటర్లకు ఒక అబ్జర్వర్ గా గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల పర్యావేక్షణ ఉంటుందన్నారు. ఇంటింటి నుంచి సమగ్ర సమాచారం సేకరించి ఆ డేటాను ఎంట్రీ చేయడంతో పాటు నవంబర్ 30 లోపు ఈ సమాచార సేకరణ పూర్తి చేయాలనే ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కులగణన కోసం ప్రభుత్వం ఇప్పటికే జీవో నెం 199 ద్వారా నిరంజన్ చైర్మన్ గా రాపోలు జయ ప్రకాశ్, తిరుమల గిరి సురేందర్, బాల లక్ష్మి మెంబర్లుగా బీసీ కమిషన్ ను నియమించిందని, రాష్ట్ర ప్లానింగ్ డిపార్ట్మెంట్ ను నోడల్ డిపార్ట్ మెంట్ గా ప్రకటిస్తూ ప్రభుత్వం గతంలోనే ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు, ఎస్సీ, ఎస్టీ పౌరులతో పాటు ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ అవకాశాలపై ప్రణాళికలు రచ్చించి వాటిని అమలు చేయడం నిమిత్తం ఈ సర్వే కోసం ఫిబ్రవరిలోనే శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేశామని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు కర్మాటక సీఎం సిద్దరామయ్య (%షిఎ రాఱఅఙుఖఙుఖఙఝష్ట్ర%) సమక్షంలో కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 4 ఫిబ్రవరి న తెలంగాణలో ఇంటింటికి సమగ్ర సర్వే చేపట్టాలని రాష్ట్ర క్యాబినెట్ తీర్మానించిందన్నారు.

## బడ్జెట్ ప్రణాళిక లేకుండా హామీలు ఇవ్వొద్దు: గ్యారెంటీలపై ఖర్గే కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : మహారాష్ట్ర, ఝూర?ండ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పథకాలు, హామీల గ్యారెంటీలపై చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న ఆయా రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ నాయకత్వం బడ్జెట్‌ను పూర్తిగా అంచనా వేయకుండా హామీలను ప్రకటించవద్దని కీలక వ్యాఖ్యలు చేశారు. బడ్జెట్‌పై ప్రణాళిక లేకుండా గ్యారెంటీలు ఇస్తే అది ఆర్థిక సవాళ్లకు దారి తీస్తుందని హెచ్చరించారు. ఇది భవిష్యత్తు తరాలకు ప్రతికూలంగా మారుతుందన్నారు. అన్ని కోణాల్లోనూ పరిశీలించి హామీలు ఇవ్వాలని సూచించారు. ఈ మేరకు ఆయన మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా, హామీలు ఇచ్చేటప్పుడు ఆర్థిక ప్రణాళికా బాధ్యత ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. హామీలను అమలు చేయలేని పక్షంలో పార్టీ ప్రతిష్ఠ దెబ్బతింటుందని హెచ్చరించారు. ప్రణాళిక లేకుండా హామీలు ఇస్తే ఆ తర్వాత వివిధ వర్గాలపై భారం పడుతుందన్నారు. త్వరలో జరగబోయే మహారాష్ట్ర ఎన్నికల్లో ఐదు, ఆరు, పది, ఇరవై గ్యారంటీలు అంటూ ఏమీ ప్రకటించడం లేదన్నారు. బడ్జెట్ ఆధారంగా హామీలు ప్రకటించాలన్నారు. లేదంటే రాష్ట్రం దివాలా పరిస్థితికి చేరుతుందన్నారు. రోడ్లు వేసేందుకు కూడా డబ్బు లేకపోతే ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారన్నారు.

## చిట్టినాయుడు డైవర్షన్ పాలిటిక్స్‌తో బిజీగా ఉన్నాడు: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షం కారణంగా ఐకేపీ కేంద్రంలో ఉంచిన రైతుల ధాన్యం పూర్తిగా తడిచిపోయిందని ఓ రైతు విమర్శలు చేస్తున్న వీడియోను కేటీఆర్ పోస్ట్ చేసి... ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ దళారి ప్రభుత్వం రైతులను నిండా ముంచిందన్నారు. వానాకాలం వరికోతలు సాగుతున్నాయని... కానీ ఈరోజు వరకు రైతుబంధు వేయలేదని ఆరోపించారు. ఇక రూ.15 వేల రైతుభరోసా ఊసే లేదన్నారు. కనీసం హార్వెస్ట్ చేసిన పంటను కూడా కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. దీంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అకాల వర్షాలకు చాలాచోట్ల కల్లాలలో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసి ముద్దయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సీజన్లో 91.28 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తున్నారని, అక్టోబర్ నెలలో 8.16 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని పౌరసరఫరాల శాఖ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కానీ, అక్టోబర్ 28 వరకు 913 మంది రైతుల నుంచి 7,629 టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారని తెలిపారు. రైతన్న అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యమని విమర్శించారు. దళారులతో కుమ్మక్కైన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం లేదని ఆరోపించారు. నేటి వరకు పూర్తి స్థాయిలో మిల్లుల కేటాయింపు జరగనే లేదన్నారు.

## పార్టీ విధానమే ప్రభుత్వ విధానం: రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి



గాంధీల కుటుంబం అంటే.. ఇచ్చిన మాటకు కట్టుబడి నడిచే కుటుంబమని చెప్పారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఇచ్చిన హామీని నెరవేర్చి తీరుతుం దని చెప్పారు. ఈ మేరకు తాజాగా ఆయన వ్యాఖ్యలు చేశారు. / ప్రస్తుతం బీఆర్ ఎస్ పార్టీ నుంచి రైతు బంధు వ్యవహారంపై రేవంత్ సర్కారుపై ఒత్తిడి పెరుగుతున్న విష యం తెలిసిందే. పైగా దీపావళి సందర్భంగా కూడా.. ఆయనపై ఈ వ్యవహారం ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో రేవంత్ ప్రతిపక్షాలను ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మాట ఇచ్చాక మరో చర్చకు తావుండదని సీఎం చెప్పుకొచ్చారు. ఎన్నో దశాబ్దాల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చి సోనియా గాంధీ మాట నిలబెట్టుకున్నారని చెప్పారు. ! ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతిహామీని నిలబెట్టుకునేందుకు తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. పార్టీ అజెండా.. ప్రభుత్వ అజెండా రెండూ ఒక్కటేనని తెలిపారు. - నాకంటూ ప్రత్యేక గుర్తింపు ఏమీ లేదు. కాంగ్రెస్ పార్టీనే ఈ గుర్తింపు ఇచ్చింది. ఎంతో మంది కష్టపడితేనే నాకు ముఖ్యమంత్రి సీటు దక్కింది - అని రేవంత్ వ్యాఖ్యానించారు. ఇక, పదవుల వేటలో ఉన్న తెలంగాణ నాయకులకు కూడా రేవంత్ రెడ్డి చురకలు అంటించారు. నాయకులు బాధ్యతగా పనిచేస్తే.. పనికి తగ్గ ఫలితం ఎందుకు రాదని ఆయన ప్రశ్నించారు. అధికారుల ను, నాయకులను సమన్వయం చేసే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ కష్టపడితేనే.. రాష్ట్రంలో సుపరిపాలన అందించడం సాధ్యమవుతుందని చెప్పారు. నవంబరు పూర్తయ్యే నాటికి కుల గణనను పూర్తి చేసి తీరతామని రేవంత్ చెప్పారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరం.. తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ **/నవంబర్ 01(జనం రిపోర్టర్):** ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెల ఒకటో తేదీనే ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం ఎనిమిదవ వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో కలసి పాల్గొని లబ్దిదారులకు పింఛన్లు స్వయంగా అందజేసారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ఎన్టీఆర్ భరోసాతో నిరుపేదలకు, నిరాశ్రయులకు ఆర్థిక భరోసా చేకూరుతుందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాగానే పింఛను మూడు వేల నుండి నాలుగు వేలకు పెంపు చేయడం, పింఛన్లు ప్రతినెల మొదటి తారీకునే అందజేయడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీకి అధిక ప్రాధాన్య తనిస్తోందన్నారు. మొదటి రోజునే నూరు శాతం పింఛన్ల పంపిణీకి కృషి చేయాలని సంబంధిత సచివాలయ సిబ్బందికి తంగిరాల సౌమ్య సూచించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఈ క్రమంలోనే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎటువంటి ఆలస్యం లేకుండా పెన్షన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయిస్తున్నట్లు స్పష్టం చేసారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బీజేపీ లోకి చేరిక



కన్నాయిగూడెం **/నవంబర్ 01(జనం రిపోర్టర్):** కన్నాయిగూడెం మండలం బుట్టయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి సత్యం ఆధ్వర్యంలో బీజేపీ బుట్టాయిగూడెం బూతు అధ్యక్షుల సమావేశం జరిగింది ఈ సమావేశం కు ముఖ్య అతీతి గా బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత హాజరైనారు ఈ సమావేశం ను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నా సంక్షేమ పథకలకు ఆకర్షతులై కన్నాయిగూడెం మండలం లో ఇలాపురం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి బీజేపీ పార్టీలో కోడె సుధాకర్ చంద్రయ్య నగేష్ పార్టీ లో చేరినారు వాళ్ళను ఉద్దేచించి మాట్లాడుతూ కాంగ్రెస్ మోస పూర్థమైన వాగ్దానాలు ఇవ్వడం వలన ప్రజలు మొయ్యరని అన్నారు పంచాయతీ ఎన్నికలో బీజేపీ పార్టీ అభ్యర్థులు గెలువాలంటే బీజేపీ సభ్యత్వం మండలం లో 2800 వందల సభ్యత్వం చేసే విదంగా చూడాలని అన్నారు అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు హమాలు చేసే అంత వరకు బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం కు బీజేపీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బీజేపీ రాష్ట్ర దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి దుర్గం సమ్మక్క బీజేవైఎం మండల అధ్యక్షులు జనగాం ఆనంద్ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పానుగంటి సంగీత మండలనాయకులు కోడె సుధాకర్ చంద్రయ్య చిట్యాల రూపేష్ సతీష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

### అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగ ఫలితమే

## ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం




ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట **/నవంబర్ 01(జనం రిపోర్టర్):** ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణం అప్సర థియేటర్ రోడ్డు, బస్ స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు కు నివాళులర్పించే కార్యక్రమం నందు ముఖ్య అతిథిగా పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూల మాలలు వేసి, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నివాళులు అర్పించిన జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ దేశంలో ఒక ప్రత్యేక స్థానం పొందింది. మాట్లాడే భాషా ఆధారంగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కోసం పోరాటం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆలోచన ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది, ఆంధ్రప్రదేశ్ కు మద్రాసు రాష్ట్ర రాజధానిగా ఉన్న సమయంలో తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలనే దీక్షతో అమరజీవి పొట్టిశ్రీరాములు 50 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు త్యాగంచేయడంతో దాని ఫలితంగానే తెలుగు మాట్లాడే ఆంధ్ర రాష్ట్రాన్ని ది 01.11.1956 నాడు ప్రత్యేక రాష్ట్రంగా కేంద్రం ప్రకటించింది. అమరజీవి పొట్టి శ్రీరాములు ఎప్పటికీ ఆంధ్ర రాష్ట్ర ప్రజల మనసులలో చిర స్థాయిగా గుర్తుండిపోయే మహోన్నత వ్యక్తి అని, ఆయన త్యాగానికి జ్ఞాపకార్థంగా రాష్ట్రములోని నెల్లూరు జిల్లాకు ఆయన పేరు పెట్టినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు, నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు

## పొన్నూరులో పొట్టి శ్రీరాములు జయంతి



పొన్నూరు **/నవంబర్ 01(జనం రిపోర్టర్):** గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో శుక్రవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి పొన్నూరు కార్యవర్గం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొన్నూరు మున్సిపల్ కమిషనర్ ఎం రమేష్ బాబు విచ్చేసి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ప్రాముఖ్యతను కలిగిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణకు తన ప్రాణ త్యాగం చేశారని కొనియాడారు ఆయన ఆశయాలు అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ముఖ్య అతిథి బాపనపల్లి ప్రభాకర్ రావు అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాటికొండ వెంకట శివరామకృష్ణ ,పట్టణ అధ్యక్షులు పోలిశెట్టి వెంకట సుబ్బారావు, కార్యదర్శి కొమ్మూరి భీమేశ్వరరావు, కోశాధికారి తాటికొండ ఉమామహేశ్వరరావు, అవ్వరు వెంకటేశ్వరావు, మద్దాలి నాగేశ్వరరావు, అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితిమహిళా విభాగ అధ్యక్షురాలు మాటూరు లక్ష్మీ కుమారి, కార్యదర్శి బొలిశెట్టి భాగ్యలక్ష్మి, కోశాధికారి బోలిశెట్టి రత్నకుమారి, పొన్నూరు పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

### అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి

### ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట **/నవంబర్ 01(జనం రిపోర్టర్):** ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో జమ్మి చెట్టు సెంటర్ వద్దగల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్థానిక నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య. మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ: తెలుగు రాష్ట్రం కోసం, ప్రజల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన త్యాగమూర్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. పొట్టి శ్రీరాములు పోరాటం ప్రతి తెలుగు వారికి గర్వ కారణం, స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు పంపిణీ పథకంలో పాల్గొన్న వెంకట నరసానాయుడు




నార్పల **/నవంబర్ 01(జనం రిపోర్టర్):** మండలం బొందలవాడ గ్రామంలో సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా పేదలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా టిడిపి నాయకులు ఆలం వెంకట నరసానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా టిడిపి నాయకులు ఆలం వెంకట నరస నాయుడు మాట్లాడుతూ 1999లో భారత దేశ చరిత్రలో నిరుపేద మహిళను ఎవరు కూడా పొగ ద్వారా అనారోగ్యం పాలు పడకూడదని ఆ రోజు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ పంపిణీ చేసి చరిత్ర సృష్టించిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని తెలియజేశారు. ఈరోజు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా సూపర్ సిక్స్ హామీల భాగంగా ఉచితంగా మూడు సిలిండర్లు పథకం పెట్టి మహిళల ముఖాల్లో ఆనందం నింపినాడు. ఎప్పుడు కూడా తెలుగుదేశం ప్రభుత్వం పేదల పక్షపాతి అని మరొకసారి నిరూపించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, వార్డ్ మెంబర్లు బయన్న, బాబు, రాజశేఖర్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ కార్యక్రమం



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ **/నవంబర్ 01(జనం రిపోర్టర్):** నందిగామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ కార్యక్రమం. ఈ కార్యక్రమం లో భాగంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఆయన త్యాగాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి తన ఆత్మ బలిధానం ద్వారా ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కు కారకుడయ్యారని, తదనంతరం కాలం లో తొలి బాషా ప్రయుక్త రాష్టం గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నవంబర్ 1, 1956 న ఏర్పాటు అయ్యిందని అన్నారు. ఆయన త్యాగ ఫలమే నవంబర్ 1 తేదిన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం జరుపుకోవాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గుర్తించి గత ప్రభుత్వం లో అధికారికంగా నిర్వహించడం జరిగింది అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమర జీవికి నివాళులర్పించిన వైసీపీ శ్రేణులు



పొన్నూరు **/నవంబర్ 01(జనం రిపోర్టర్):** ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా గుంటూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన వేడుకల్లో జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు పాల్గొని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం జెండా వందన కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్సీ యేసు రత్నం,గుంటూరు పట్టణ అధ్యక్షులు వనమా బాల వజ్రబాబు , పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ , గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా , మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త వేమారెడ్డి, మేకతోటి దయాసాగర్ ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ యాదవ్ , పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కరువు మండలంగా ప్రకటనపై ఆకుల బాబు హర్షం

నార్పల **/నవంబర్ 01(జనం రిపోర్టర్):** నార్పల, మండలాన్ని కరువు మండలంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల టిడిపి నేత ఆకుల విజయ్ కుమార్ బాబు హర్షం వ్యక్తం చేశారు.మండల వ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు.రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాబు కోరారు.వర్షాభావం కారణంగా రైతులు అధిక శాతం మంది విత్తనం కూడా వేయలేకపోయారని తెలిపారు. మండలంలో నెలకొన్న పరిస్థితులను అధికార యంత్రాంగం ప్రభుత్వానికి సరిగా నివేదించడం పట్ల అధికారులకు ఆకుల బాబు కృతజ్ఞతలు తెలిపారు.

### నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో

## వర్రీ మధుప్రియ పుట్టినరోజు వేడుకలు



**/నవంబర్ 01(జనం రిపోర్టర్):** హైదరాబాదు వాస్తవ్యులు వర్రీ చంద్ర మహేష్ గారి తన భార్య వర్రీ మధుప్రియ గారి పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగింది భోజనాన్ని నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఫౌండర్ నరసింహ గారి చేతుల మీదుగా మరియు ఆంజనేయులు చేతులమీదుగా పొదిలి కాలేజీ రోడ్ లోని శ్రీపతి నగర్ లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి తదుపరి మంచి భోజనాన్ని అందించడం జరిగింది. భోజనం అందుకున్న నిరుపేదలు మధుప్రియ గారిని నిండు మనసుతో ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసింహారావు, ఆంజనేయులు, శ్రీను, బ్రహ్మ రెడ్డి, రాధ తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన మున్సిపల్ కమిషనర్



పొన్నూరు **/నవంబర్ 01(జనం రిపోర్టర్):** పొన్నూరు పట్టణం ఐదవ వార్డులో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్నా రూ.4 వేలు పింఛను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. శుక్రవారం రోజే నూరు శాతం పింఛన్లు పంపిణీ చేయాలని సచివాలయ సిబ్బందిని కమీషనర్ రమేష్ బాబు ఆదేశించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు కు నివాళులర్పించిన తహసిల్దార్..




పొన్నూరు **/నవంబర్ 01(జనం రిపోర్టర్):** రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా పొన్నూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసిల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాం కోసం ఆనాడు పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష చేసి అసువులు బాసారని ఆయన చేసిన త్యాగం ఆంధ్రులు మరువలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.

### దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## నిరుపేదలకు బట్టలు పంపిణీ



పొదిలి **/నవంబర్ 01(జనం రిపోర్టర్):** దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజనం సేకరణ మరియు పాత బట్టలు సేకరణ చేసి నిరుపేదలకు పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్.కె రిహాన గారు ఫౌండర్ నరసింహారావు 40 చీరలు ఇవ్వడం జరిగింది మీ చీరలను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ సహాయకులు రాధా చేతులమీదుగా పొదిలి చిన్న బస్టాండ్లో తిరుగుతున్న నిరుపేదలకు మరియు యాచకులకు 35 చీరలను పంపిణీ చేయడం జరిగింది బట్టలు అందుకున్న నిరుపేదలు సంతోషాన్ని వ్యక్తం చేశారు ఎస్కే రిహానా గారిని చల్లగా ఉండాలని దీవించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహ, ఆంజనేయులు, బ్రహ్మ రెడ్డి, రాధా తదితరులు పాల్గొన్నారు

## దేశంలోని అతి ఎక్కువ సభ్యత్వాలు గల పార్టీ బిజెపి

బీజేపీ ప్రాథమిక సభ్యత్వం చేయిస్తున్న బంగ్ల స్వాతిలక్ష్మీకాంత్ రెడ్డి దంపతులు



అమరచింత వనపర్తి జిల్లా **/నవంబర్ 01(జనం రిపోర్టర్):** బీజేపీ కార్యకర్తలకు, నాయకులకు, రైతులకు, వ్యాపారస్తులకు, విద్యావంతులకు,ఉద్యోగస్థులకు మరియు బీజేపీ కుటుంబసభ్యులకు దీపావళి శుభాకాంషలు తెలిపారు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి దంపతులు. దీపావళి పండగ శుభ సందర్భముగా నర్వ మండలకేంద్రములోని 3 భూతులలో (274,275,276) కలిపి 1000 మందికి బీజేపీ సభ్యత్వం చేయించారు, ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రదామోదర్ దాస్ మోడీ గారి విజన్ 2047 కల్లా మన భారతదేశాన్ని ప్రపంచంలోని అగ్రరాజ్యాల సరసన నిలపడమే లక్ష్యంగా పని చేస్తున్నాడని అన్నారు. దానికి గుర్తుగా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి బీజేపీ ప్రాథమిక సభ్యత్వంలో భాగంగా తన మొబైల్ రెఫరల్ కౌంట్ ద్వారా 2047 మందికి బీజేపీ సభ్యత్వం చేయించారు.అదేవిదంగా ప్రతి బీజేపీ కార్యకర్త ప్రతి భూత్ నుంచి 200 మందికి పైగా సభ్యత్వం చేయించాలని, అదేవిదంగా ప్రతి భూత్ లో ఇద్దరు వ్యక్తులు వంద వంద బీజేపీ సభ్యత్వం చేస్తేనే బీజేపీ క్రియాశీల సభ్యత్వానికి అర్హత సాధిస్తారని ఈ సందర్భముగా గుర్తుచేస్తూ, ఇట్టి విషయాన్ని బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాలుగా భావించాలని కోరుతూ బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి కోరారు.

### దీపం 2.0 పథకాన్ని ప్రారంభించిన

## ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, **/నవంబర్ 01(జనం రిపోర్టర్):** నందిగామ నియోజకవర్గంలో సూపర్ సిక్స్ పథకంలో భాగంగా సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల దీపం 2.0 పథకాన్ని నందిగామ పట్టణంలో బాబు జగజీవన్ రావ్ హాల్ లో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఎన్నికల హామీలల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైనటువంటి ఉచిత దీపం పథకం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని ఇప్పటికే అనేక పథకాలు కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని త్వరలో మిగిలిన పథకాలను ఇచ్చిన హామీలను కూడా నెరవేరుస్తారని తెలిపారు. దీపం 2.0 పథకం ద్వారా నందిగామ నియోజకవర్గంలో 69 వేల 222మంది లబ్ధిదారులు ఈ పథకానికి అర్హులు అయ్యారని మార్చి 31వ తేదీ లోపు బుకింగ్ చేసుకోవాలని ఒక్కొక్క సిలిండర్ పై 827 రూపాయలు రెండు రోజుల్లో మీ ఖాతాలో జమవుతుందని తెలిపారు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.

## మాలల ఐక్యత అభివృద్ధి సమ్మేలనం విజయవంతం చేయండి



కరీంనగర్, **/నవంబర్ 01(జనం రిపోర్టర్):** రామడుగు మండల కేంద్రంలో శుక్రవారం రోజున కరపత్రం ఆవిష్కరించారు.కరీంనగర్ జిల్లా మాలమహానాడు నాయకులు చేరుకొని కరీంనగర్ జిల్లా కేంద్రంలో 3వ తేది నాడు మధ్యాహ్నం 2గ పద్మనాయక ఫంక్షన్ హాల్ లొ జరిగే మాలల ఐక్యత అభివృద్ధి సభకి పెద్దసాంకేలో కుటుంబ సమేతంగా పాల్గొనాలని నాయకులు కోరారు. మాల యువకులు, ఉద్యోగులు, మరియు మాల జాతి విద్యార్థులు, విద్య, ఉద్యోగలు, సామాజిక, ఆర్థిక, పరిశ్రమిక రంగాలలో వెనకబడిపోయాం అని ప్రభుత్వాలు మాలలకు అన్యాయం చేస్తున్నాయి మరియు మాల జాతికి జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలి, మాలలు గ్రామగ్రామన చైతన్యం కావాల్సిన సమయం అని తెలియజేస్తూ... ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా అధ్యక్షులు కాడే శంకర్, ఎలుక అంజన్న, గంట శ్రీనివాస్, మొగురం రమేష్. తాళ్ల వెంకటేష్, మేడి మహేష్, మేడి అంజయ్య దామర సత్యం పండుగ భాను తేజ జవ్వాజి అజయ్ రామడుగు మండలం మాల మహానాడు అధ్యక్షులు పల్నాటి చంద్రయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు కర్ణ శీను మాల మహానాడు సీనియర్ నాయకులు కిషన్ చందర్ అంజయ్య తిరుపతి దేవేందర్ రవి మల్లేశం లచ్చిరాజం తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు దుప్పట్ల పంపిణీ...



పొన్నూరు /నవంబర్ 01(జనం రిపోర్టర్): మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ యొక్క దాతలు సహాయ సహకారంతో శుక్రవారం పట్టణంలోని విద్యానగర్ వృద్ధాశ్రమంలో ఉచిత చలి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిడుబ్రోలు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జాగర్లమూడి సుధీర్, ఆరే ప్రసాద్, చల్లపల్లి సోమరాజు , కర్ర మహేష్ , ఎనుముల సన్నీ చేతుల మీదుగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమల శెట్టి ఉమా శంకర్ మాట్లాడుతూ మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ తరఫున పొన్నూరులో రక్తదానం అన్నదానం అలానే అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ముఖ్యంగా మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ దాతలు మిత్రులు శ్రేయోభిలాషులు సేవా సభ్యులతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి మన పొన్నూరు ని ఈ సంస్థ తరఫున ఎంతోమందికి ఊరు పేరును కూడా తెలియచేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ సంస్థ స్థాపించడానికి ముఖ్య ఉద్దేశం కూడా అత్యవసర పరిస్థితుల్లో ఆపదలో ఉన్న వారికి రక్తం ఏర్పాటు చేయడం ముఖ్య ఉద్దేశం దాంతోపాటు సమాజ సేవ, అన్నదానం, విద్యార్థులకు పుస్తకాలు, అలానే ఎంతోమందికి ఉపయోగపడే విధంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ట్రెజరీ చిలకపాటి సింహాద్రి ,కార్యవర్గ సభ్యులు పోలిశెట్టి విజయకుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ వెంటనే చేయాలి

**రైతు భరోసా ఖరీఫ్ రవి కలిపి 15 వేల రూపాయలు రైతు ఖాతాలో వెంటనే జమ చేయాలి.**

**రైతులు పండించిన పంటలన్నిటికీ న్యాయమైన కనీస మద్దతు ధరలు నిర్ణయించి ప్రభుత్వమే విస్తృతంగా కొనుగోలు చేయాలి**



అమరచింత ( వనపర్తి) /నవంబర్ 01(జనం రిపోర్టర్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తున్న ఇంతవరకు రైతులకు ఇచ్చిన హామీలు అమలు కావట్లేదని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపీకేఎస్) వనపర్తి జిల్లా అధ్యక్షులు కే రాజన్న ఆరోపించారు. వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వనపర్తి కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం కలెక్టర్ ఆదర్శ్ సురభి కి పత్రం అందించారు .ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కే రాజన్న మాట్లాడుతూ రైతులకు ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షలు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని. ఖరీఫ్ -రబ్బి సీజన్లను కలిపి 15000 రూపాయలు రైతులకు ఖాతాలు వేయాలని. 58 సంవత్సరాలు దాటిన రైతులకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని దొడ్డు, సన్న ధాన్యం తో పాటు అన్ని పంటలకు 500 బోనస్ చెల్లించాలని రైతు బీమా, పంటల బీమాకు ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి అమలు చేయాలని, ధరణి సమస్యలు పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని కొనుగోలు కేంద్రాల దగ్గర రైతుల నుండి తరపు లెక్కల రెండున్నర కిలోల వడ్లను తీసుకునే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య జిల్లా నాయకులు వాసిరెడ్డి మనివర్ధన్ నగేష్ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలఅన్న నాయకులు వెంకటేష్, అరుణ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి అమరచింత ఆత్మకూరు మండలాల్లో ఎమ్మెల్యే వాకిటి జన్మదిన వేడుకలు



అమరచింత ఆత్మకూర్ /నవంబర్ 01(జనం రిపోర్టర్): మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలను శుక్రవారం వనపర్తి జిల్లాలోని ఉమ్మడి అమరచింత, ఆత్మకూరు మండలాల్లో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐయుబుఖాన్ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి పట్టణ



అధ్యక్షులు అరుణ్ కుమార్ కార్యకర్తలతో కలిసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా భారీ కేకును ఏర్పాటు చేసి ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ సీనియర్ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఆత్మకూరు పట్టణంలోని సాయిబాబా దేవాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు పరమేష్ రహమతుల్లా తులసిరాజ్ యాదవ్ నల్లగొండ శ్రీనివాసులు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముళ్ళపొదలో పసికందు లభ్యం.. ఆసుపత్రికి తరలింపు

అమరచింత వనపర్తి జిల్లా /నవంబర్ 01(జనం రిపోర్టర్): వనపర్తి జిల్లా అమరచింత మండలంలోని కిష్టం పల్లి





గ్రామంలో శుక్రవారం అమానవీయ సంఘటన చోటుచేసుకుంది. అప్పుడే పుట్టిన ఆడ పసికందును కిష్టం పల్లి గ్రామ వాల్మీకి దేవాలయం ఎదురుగా ఓ ముళ్ళపొదలో గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్లారు. చిన్నారి కేకలు విన్న స్థానికులు రాజు అక్కడికి వెళ్లి చూశారు. చిన్నారి ఒంటికి స్వల్పంగా గాయాలు కావడంతో అప్పటికప్పుడే పాలు పట్టించి ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చిన్నారిని పరీక్షించి ప్రాథమిక చికిత్సలు చేశారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# వికారాబాద్ లో సంచలనం సృష్టించిన మణప్పురం కేసు నిందితుడి అరెస్ట్

## జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి /నవంబర్ 01(జనం రిపోర్టర్): ఇటీవల వికారాబాద్ పట్టణం లో మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ లో భారీ దొంగతనం జరిగి సంచలనం సృష్టించిన కేసులోని నిందితుడిని కర్ణాటక రాష్ట్రం లోని ఔరద్ తాలూకా లోని నారాయణపూర్ గ్రామం లో అరెస్ట్ చేయడం జరుగుతుంది. ఇట్టి కేసు యొక్క వివరలలోకి వెళితే 19.10.2024 రోజున వికారాబాద్ పోలీస్ స్టేషన్ కు మణప్పురం రీజినల్ మేనేజర్ రవీంద్ర కుమార్ నుండి వికారాబాద్ పట్టణం లోని మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ నందు ఆడిటర్ తన టీం సభ్యులతో కలసి 16.10.2024 రోజున అడిట్ చేయగా ఒక బంగారం ప్యాకెట్ తక్కువ వస్తుంది అని నాకు ఫోన్ చేసి తెలపగా నేను 17.10.2024 రోజున వికారాబాద్ బ్రాంచ్ కి రాగ వికారాబాద్ బ్రాంచ్ లో మేనేజర్ విశాల్ లేకపోవడం తో అతనికి ఫోన్ చేయగా విశాల్ ఫోన్ లేపకపోవడంతో అనుమానం వచ్చి స్ట్రాంగ్ రూమ్ తెరచి ఆడిటర్ మరియు ఇతర సభ్యులతో కలసి అడిట్ నిర్వహించగా మొత్తం 63 బంగారం నగల ప్యాకెట్ లు కనిపించడం లేదు. వీటి మొత్తం బరువు సుమారు 2944.226 గ్రాములు, సుమారు వాటి విలువ 2,10,80,290 రూపాయలు ఉంటుంది. వికారాబాద్ బ్రాంచ్ మేనేజర్ విశాల్ తన కంపెనీకి నమ్మకద్రోహం చేసి, మోసపూరితంగా బంగారు నగల దొంగతనం చేసినాడు. అతనికి వికారాబాద్ మణప్పురం ఉద్యోగులు అయిన జూనియర్ అసిస్టెంట్ లు శివప్రసాద్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి మరియు ఆడిటర్ రాజకుమార్ లు సహకరించారు అని ఫిర్యాదు రాగ వికారాబాద్ ఎస్పీఆదేశాల మేరకు వెంటనే వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి కేసులో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వికారాబాద్ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి మరియు సిసిఎస్ ఇన్స్పెక్టర్ బలవంతయ్య ఆధ్వర్యంలలో ప్రత్యేక బృందలను ఏర్పాటు చేసి ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించి నమ్మదగిన సమాచారం మేరకు ఈ రోజు ఉదయం ఏ వన్ నిందితుడు విశాల్ ను తన స్వగ్రామం నారాయణపూర్ గ్రామం లో అరెస్టు చేసి వికారాబాద్ డిఎస్పి ముందు హాజరుపర్చడం జరిగింది.

నేరం చేసిన విధానం :నేరస్థుని వివరాల లోకి వెళితే నేరస్థుడు విశాల్ జులై 2023 నుండి వికారాబాద్ మణప్పురం బ్రాంచ్ నందు మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. మణప్పురం గోల్డ్ లోన్ కంపనీ నిబంధనల ప్రకారం ఈ కంపనిలో గోల్డ్ లోన్ తీసుకోవాలంటే ఆధార్ కార్డ్, పాన్ కార్డ్,మొబైల్ నెంబర్ మరియు బంగారం తీసుకొని బ్రాంచ్ కి వెళ్ళాలి ఆన్లైన్ కస్టమర్ వివరాలు నమోదు చేసి కస్టమర్ ఐడి అయిన తర్వాత బంగారం యొక్క నాణ్యతా ను పరిశీలించి ఒక గ్రామ్ ప్లేడ్జ్ విలువ 5,000 రూపాయలు వరకు లోన్ ఇవ్వడం జరుగుతుంది. ఒక సారి ఒక కస్టమర్ ఐడి నమోదు అయిన తర్వాత ఆ కస్టమర్ మళ్ళీ గోల్డ్ లోన్ తీసుకోవాలంటే బంగారం తప్ప ఎలాంటి డాక్యుమెంట్స్ అవసరం లేదు. ఎన్ని సార్లు అయిన బంగారాన్ని పెట్టుకోవచ్చు. మరియు తమ బిజినెస్ కొరకు ప్రతి రోజు ఒక లోన్ తప్పకుండా చేయాలని కంపెనీ నిబంధనల ప్రకారము దానిని తన అవసరాల కోశము బ్రాంచ్ ఎడ్ అయోనా మనప్పరం మేనేజర్ విశాల్ వియోగించుకొని మేనేజ్మెంట్ యొక్క డబ్బును నకిలీ లోన్లు ద్వారా నగదు రూపములో తీసుకొని ఖజేయాలని పన్నాగం పన్ని తన క్రింది స్థాయి సిబ్బందిని తను నిజాయితీ పరుడిగా నమ్మించి మొత్తం 20 మంది కస్టమర్ల పైన 63 నకిలీ ఇన్ వెంటరీ ఐడిలు నమోదు చేసి మొత్తం 1 కోటి 24 లక్షల రూపాయలు బ్రాంచ్ నుండి ఖజేయడం జరిగింది. పై అధికారులు ఆడిట్ కు వచ్చే సమయం లో నిందితుడు ఏ ఏ ఐడికలలో ఆడిట్ జరుగుతుందో అట్టి ఐడింల సమాచారం ముందుగానే తెల్సుకోని అ ఐడి లలో సరిపడా బంగారాన్ని చెకింగ్ సమయములో పెట్టేవాడు. ఈ విధంగా బంగారాన్ని తాను చేసిన నకిలీ %×ణ% లు గుర్తు పట్టకుండా తయారు చేసి చూపించే వాడు. ఈ విధంగా డబ్బులు తీసుకొని కోట్లు సంపాదించాలని దురాశతో బెట్టింగ్ పెట్టడం జరిగింది. ఇందులో కొంత డబ్బు తన సొంతనికి కూడా వాడుకోవడం జరిగింది. కస్టమర్ల కుదువ పెట్టిన బంగారం ప్యాకెట్ల నుండి 5 ప్యాకెట్లు దొంగతనం చేసి పారిపోగా నమ్మదగిన సమాచారం మేరకు ఈ రోజు నిందితున్ని వికారాబాద్ పోలీస్ స్టేషన్ పోలీసులు అరెస్ట్ చేసి 5 బంగారం ప్యాకెట్లు లోని 83గ్రాముల బంగారం, 10 లక్షల రూపాయల డబ్బులను రికవరీ చేయడం జరిగింది. 2944.226 గ్రాములు బంగారానికి సంబంధించిన కేసు అవ్వడం వలన ఇట్టి కేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించడం జరిగింది. ఇట్టి కేసులో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ఫిర్యాదు రాగానే కేసు క్రైమ్ నెంబర్ 383/2024,%దీమీ% సెక్షన్లు 303(2), 316(5), 318(4)ల క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించడం జరిగింది.నేరస్థునికి సహకరించిన వారిపైన , ఆడిట్ నిర్వహించిన వారిపైన , విజిలెన్స్ టీమ్, క్రికెట్ బెట్టింగ్ నిర్వహకులపైనా దర్యాప్తు కొనసాగడం జరుగుతుంది. అలాగే మునప్పరం లో గల కస్టమర్స్ యొక్క ఏ బంగారము దొంగలించ బడలేదు . మునప్పరం లో గల ఏ కస్టమర్ కూడా దిగులు చెందనవసరము లేదు అని కె నారాయణరెడ్డి ఐపీఎస్ తెలియజేయడమైనదిఇట్టి కేసులో పని చేసిన వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బలవంతయ్య, వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్,ధరూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘురాములు మరియు ఇతర అధికారులు, సిబ్బందిని అభినందించడం జరుగుతుంది.

# రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి పామేనా భీమ్ భరత్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి /నవంబర్ 01(జనం రిపోర్టర్): తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ ,రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క)ను తెలంగాణ ప్రజా భవన్ లోని వారి కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసిన చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ మరియు వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , మొయినాబాద్ మండల అధ్యక్షులు మానయ్య , రంగా రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు జైపాల్ రెడ్డి , భాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి , సీనియర్ నాయకులు భిక్షపతి మరియు తదితరులు పాల్గొన్నారు..

# పింఛన్ల పంపిణీలో సర్వర్ తో ఇబ్బందులు



నార్పల /నవంబర్ 01(జనం రిపోర్టర్): ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేయడంలో సర్వర్ సక్రమంగా పనిచేయకపోవడం వల్ల అధికార యంత్రాంగం ఇబ్బందులు పడ్డారు. ఒక్కో పింఛన్దారునికి పింఛన్ ఇవ్వడానికి కొన్ని సందర్భాల్లో గంటల కొద్ది సమయం పట్టింది. పింఛన్దారు లందరికీ పింఛన్లు అందించి వంద శాతం పూర్తి చేయాలని అధికార యంత్రాంగం ఉరుకులు పరుగులు తీసింది. పింఛన్ దారులు కొందరు అందుబాటులో లేకపోవడం వల్ల కూడా వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది ఇబ్బంది పడ్డారు. పింఛన్ దారులందరికి పింఛన్ ఇవ్వడానికి కృషి చేస్తున్నామని ఎంపీడీవో గంగావతి తెలిపారు. మండలంలో 8673 మంది పింఛన్ తీసుకునే లబ్ధిదారులు ఉన్నారని, కొందరు అందుబాటులో లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం 96 శాతం లబ్ధిదారులకు పింఛన్ అందివ్వడం జరిగిందని ఎంపీడీవో గంగావతి తెలిపారు.

# కరువు మండలంగా ప్రకటించడం హర్షదాయకం



నార్పల /నవంబర్ 01(జనం రిపోర్టర్): నార్పల మండలాన్ని కరువు మండలంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రకటించడం హర్షదాయకమని టిడిపి నాయకులు ఆకుల విజయ్ కుమార్ ( బాబు) పేర్కొన్నారు. వర్షాభావం వల్ల మండల వ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. రాష్ట్రంలో కొన్నిచోట్ల అధిక వర్షాలు, వరదలు వచ్చాయని తెలిపారు. ఇక్కడ మాత్రం సరైన వర్షాలు లేక కరువు పరిస్థితులు నెలకొన్నాయని, రైతుల కోరిక మేరకు రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలం గా ప్రకటించిందని తెలిపారు. రైతాంగానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని టిడిపి నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు) తెలిపారు.

# వైసిపి కార్యకర్తను పరామర్శించిన అంబటి





పొన్నూరు /నవంబర్ 01(జనం రిపోర్టర్): గుంటూరు జిల్లా పెదకాకాని గ్రామంలోని గౌడ పాలెం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బొర్రా ఏడుకొండలు ఇటీవల ప్రమాదానికి గురయ్యారు. శుక్రవారం పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పార్టీ శ్రేణులతో కలిసి బుర్ర ఏడుకొండలు గృహానికి వెళ్లి ఆయన్ను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే కోరుకోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోళ్ళ స్వరూప శ్యామ్ , చాగంటి మురళీమోహన్ రెడ్డి,ఉయ్యూరు సతీష్ రెడ్డి, కుక్కల రాంప్రసాద్, కారంకి వెంకటేశ్వరరావు, వార్డు మెంబర్ షేక్ ఆరిఫ్ , భాను కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపైకి ఉన్న గుట్టను తొలగించండి..





పొన్నూరు /నవంబర్ 01(జనం రిపోర్టర్): గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం జిబిసి రోడ్డు ప్రధాన రహదారి సెయింట్ అన్స్ పాఠశాల ఎదురు రోడ్డుపైకి రాళ్లగుట్ట ఏళ్ల తరబడి ఉంది. ఈ రాళ్లగుట్ట వలన ప్రధాన రహదారిలో ని వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. స్కూలు ఎదురు స్పీడ్ బ్రేకర్లు ఉండటం మరో ప్రక్క రాళ్లగుట్ట ఉండటంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గతంలో అధికారులకు తొలగించమని ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న ధాఖలాలు లేవని,రాళ్లగుట్ట లో పెద్ద పెద్ద చెట్లు పెరిగి ప్రక్కన ఉన్న ట్రాన్స్ఫారం పై పడుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు సమస్యపై దృష్టి సారించి పరిష్కరించాలని కోరుతున్నారు.

# నిర్దేశించిన కాల వ్యవధిలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి చేయాలి....

## -జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ....



రామగుండం/నవంబర్ 01(జనం రిపోర్టర్): నిర్దేశించిన కాల వ్యవధిలో ప్రణాళికాబద్ధంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) జె. అరుణ శ్రీ ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో శుక్రవారం ఆర్ జి %-% 1 , సింగరేణి కమ్యూనిటి హాల్ లో ఎన్యూమరేటర్ల కు , సూపర్ వైజర్ లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రణాళికా శాఖ నుండి జారీ చేసిన మార్గ దర్శకాలననుసరించి సమగ్ర సర్వే ఫారమ్ నింపాలని అన్నారు. తమకు కేటాయించిన ఎన్యూమరేషన్ బ్లాక్ లోని అన్ని ఇళ్లను సందర్శించి సర్వే ఉద్దేశ్యాన్ని వివరించి పూర్తి వివరాలు సేకరించి షెడ్యూల్ పూరించాలని అన్నారు. సర్వే షెడ్యూల్ ముందుగా తెలియజేసి కుటుంబ సభ్యులు తమ వద్ద ఆధార్ కార్డు , రేషన్ కార్డు , ధరణి పాసు పుస్తకం అందుబాటులో ఉంచుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. కంప్యూటర్ ప్రొజెక్టర్ సహాయంతో ఎన్యూమరేటర్లకు , సూపర్ వైజర్ లకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో అడిగిన వివరాలను పూరించడం పై డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ లింగారెడ్డి శిక్షణ ఇచ్చారు. రామగుండం తహశీల్దార్ కుమార స్వామి , అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రాజలింగు , నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ ఆంజనేయులు , ఆర్ ఐ లు శంకర్ రావు , కరుణాకర్ , సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ , మెప్మా టి ఎం సి ఊర్మిళ , సి ఓ లు , ఆర్ పి లు , అంగన్ వాడీ కార్యకర్తలు , ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. కాగా నగర పాలక సంస్థ పరిధిని 446 ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి ఒక్కొక్క బ్లాకుకు 150 నుండి 175 వరకు ఇండ్లు కేటాయించారు. ఎన్యూమరేటర్ల కు సర్వే సామాగ్రి పంపిణీ చేశారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం పలికిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



గోపాలపురం/నవంబర్ 01(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం ఐ.ఎస్.జగన్నాథపురం లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అనంతరం ఐఎస్ జగన్నాధపురం గ్రామంలో ఉచిత గ్యాస్ పథకంలో భాగంగా దీపం-2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ మరియు కూటమి ఎమ్మెల్యే చేతుల మీదుగా జెండా ఊపి దీపం 2 ఉచిత గ్యాస్ సిలిండర్లు వాహనాన్ని ప్రారంభించారు... ఈ కార్యక్రమంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు ,ఆంధ్రప్రదేశ్ టూరిజం మినిస్టర్ కందుల దుర్గేష్ , గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు ఉంగుటూరు శాసనసభ్యులు పచ్చమట్ల ధర్మరాజు తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ,జిల్లా జనసేన ప్రెసిడెంట్ గోవిందరావు,నారా శేష జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ మరియు తదితర అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు...



# అంతా మా ఇష్టం...




పొన్నూరు /నవంబర్ 01(జనం రిపోర్టర్): గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం 16వ వార్డు పరిధిలోని ఓవర్ బ్రిడ్జి ప్రక్కన కలప వ్యాపారులు తమ కలపను రోడ్డుపైనే యదేచ్ఛగా వేసి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నారు. పెద్ద పెద్ద కలపబాదులు రోడ్డుపైనే వేసి" అంతా మా ఇష్టం"అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. గతంలో కమిషనర్ గా పనిచేసిన అధికారిణి కి ప్రజలు కలప వ్యాపారులపై ఫిర్యాదు చేస్తే వాటిని ఆ ప్రాంతం నుంచి ఆమె అధికారిణి బదిలీ కావడంతో మళ్లీ వ్యాపారులు షరా మామూలే అన్నట్లుగా రోడ్లపై కలప వేసి రోడ్డును ఆక్రమించేస్తున్నారు. వ్యాపారులు వేసిన కలపను తొలగించి సమస్యను పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు



నార్పల/నవంబర్ 01(జనం రిపోర్టర్): మండలం పరిధిలోని సిద్ధరాచర్ల గ్రామ సచివాలయంలో సర్పంచ్ సాకే. రామాంజనేయులు ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి నిర్వహించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని, భాష ప్రయుక్త రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని శ్లాఘించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాకే. కుళ్లాయప్ప, వీఆర్వో మౌనిక, వార్డ్ మెంబర్ సావిత్రమ్మ, విలేజ్ సర్వేయర్ శ్రీకాంత్, డిజిటల్ అసిస్టెంట్ సురేష్, ఏఎన్ఎం ఫరీదా, అమృతాంజలి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేరు గొప్ప ఊరు దిబ్బ పేరుకే పెద్ద ఆస్పత్రి, కనీసం పార్థివ వాహనం లేని దుస్థితిలో ఉంది గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి.....




రామగుండం/నవంబర్ 01(జనం రిపోర్టర్): గోదావరిఖని లోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి పేరుకే పెద్ద ఆస్పత్రి కనీసం పార్థివ వాహనాల కూడా లేకపోవడం విడ్డూరంగా ఉందని, గత కొన్నేళ్లుగా వైద్యాధికారులు జిల్లా ముఖ్య అధికారులకు గత ప్రభుత్వాలకు విన్నవిస్తున్న పట్టించుకునే నాథులె లేరని డి హెచ్ పి ఎస్ నాయకులు మద్దెల దినేష్, ఏర్రల రాజయ్య లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ... రామగుండం, గోదావరిఖని అంటేనే పారిశ్రామిక ప్రాంతం ఎప్పుడు ఎక్కడ ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి అని, అదే విధంగా ఈ ప్రాంతంలో సింగరేణి గనులు, భూగర్భ గనుల, వివిధ ఎన్టీపీసీ, అర్ఎఫ్సిఎల్ లాంటి పరిశ్రమలు, నగర పాలక సంస్థ, జాతీయ రహదారి, గోదావరి పరివాహక ప్రాంతం, ఇలా వీటిలో రోడ్డు ప్రమాదాలను, గని ప్రమాదాలు, వివిధ కారణాలతో ఆత్మహత్యలు చేసుకుంటు ప్రాణాలు వదులుతున్న వారు ఎందరో ఉన్నారని అవేదన వ్యక్తం చేశారు. ఇలా మృతి చెందిన లేదా ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని ప్రభుత్వ ఆస్పత్రి తీసుకవచ్చిననంతరం మృతి చెందుతున్నారాన్నారు.మృతి చెందిన వారి మృత దేహాలను వారి స్వస్థలాలకు, వారిండ్లకు పంపించడానికి ఆర్థికంగా ఉచిత పార్థివ




వాహనాలు లేక అనేక రకాలుగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే పెద మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని, అతి పెద్ద పారిశ్రామిక ప్రాంతం అయిన గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉచిత 2 పార్థివ దేహాలను తరలించి, వాహనాలు అందుబాటులోకి తీసుకురావాలి రామగుండం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ లతో పాటు ఆరోగ్యశాఖ మంత్రి, ముఖ్యమంత్రి లను ట్విట్టర్ ఎక్స్ ద్వారా కోరామని మద్దెల దినేష్ పేర్కొన్నారు.

### సంక్షేమ పథకాలు అమలులో భాగంగా

# గ్యాస్ సిలిండర్ లు పంపండి



రేపల్లె /నవంబర్ 01(జనం రిపోర్టర్): కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తుందని రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు వారి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు శుక్రవారం నువ్వు ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు పథకాలలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ ను పంపిణీ చేశారు ప్రజలకు అందించే సంక్షేమ పథకాలకు ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత అందజేస్తున్నారు దీపం టు పథకం లో మొదటి సిలిండర్ను పంపిణీ చేస్తున్నామన్నారు మొదటి ఉచిత సిలిండర్ పొందటానికి మార్చి 31 2025 వరకు బుకింగ్ చేసుకోవద్దు అన్నారు లబ్ధిదారులు సిలిండర్ పొందుటకు ముందుగా నగదు చెల్లించి గ్యాస్ సిలిండర్ తీసుకుంటె 48 గంటల్లో వారి అకౌంట్లోకి నగదు జమ చేయడం జరుగుతుందన్నారు ప్రభుత్వం సంవత్సరానికి మూడు సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలియజేశారు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాన్ని మురలీధర్ రావు రాష్ట్ర కార్యదర్శి గోడపాటి శ్రీనివాసరావు జనసేన నాయకుడు మతి భాస్కరరావు నిజాంపట్నం మండల జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య మండలం నడుంపల్లి చెరుకుపల్లి %వీ=ూ% పద్మావతి, డూప్యూటీ తహసీల్దార్ ఓంకార్, గోగినేని వసుధ, మాజీ ఎంపీపీ మొహమాటం రాధాకృష్ణ, మల్లాది రామకృష్ణ, సురేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు...

# 97 శాతం పించన్లు పంపిణీ



మొగల్తూరు, నవంబరు1. జనం రిపోర్టర్: ఎన్టీఆర్ భరోసా పించన్లు పంపిణీ సుమారు 97 శాతం జరిగింది .శుక్రవారం ఒక పూట జాప్యం జరగడం వలన లబ్ధిదారులు ఇబ్బందులు పడ్డారు. ఉదయం 7 గంటలు నుండి పంపిణీ ప్రారంబించినా ఒక గంట అనంతరం సర్వర్లు మొరాయించాయి. తిరిగి 1 గంట సమయంలో సర్వర్లు పనిచేయడంతో పించన్లు ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు అందించారు. ఎంపీడీవో త్రిశూల పాణి, ఈవోపి ఆర్ డి నవీన్ కిరణ్ లు మొగల్తూరు పంచాయతీ పరిధి పడమటిపాలెంలో పించన్లు పంపిణీ పర్యవేక్షించారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు సంబంధించి 10,609 మంది లబ్ధిదారులకు గానూ మద్యాహ్నం 3 గంటల సమయం వరకూ 3వేల మందికి పించన్లు అందించగా మిగిలిన లబ్ధిదారులకు పొద్దుపోయే వరకూ సిబ్బంది అందించారు. మండలంలో సుమారు 35 శాతం ఎట్టకేలకు పంపిణీ చేశారు.

# అత్యంత పారదర్శకంగా దీపం-2 పథకం అమలు

### లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి.

### ఇన్-ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ/నవంబర్ 01(జనం రిపోర్టర్): రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అత్యంత పారదర్శకంగా దీపం-2 పథకం అమలుకు చర్యలు తీసుకున్నామని, లబ్ధిదారులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇన్ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ తెలిపారు. శుక్రవారం విజయవాడలోని పటమటలో ఇన్ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా, విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్.. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి దీపావళి కానుకగా మహిళల సేవల్లో దీపం-2 పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీ వ్యాన్‌ను జెండా ఊపి ప్రారంభించి, లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఇన్ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని శ్రీకాకుళం జిల్లాలో ప్రారంభించారని.. ఈ క్రమంలోనే జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ పథకాన్ని ప్రారంభించే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లాలో ప్రస్తుతానికి దాదాపు 4.96 లక్షల మంది అర్హులైన లబ్ధిదారులు ఉన్నారని.. వీరు పథకాన్ని ఉపయోగించుకోవాలన్నారు. పథకం కింద లబ్ధి పొందేందుకు ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్, ఆధార్ నంబర్, రైస్ కార్డు ఉండాలని, ఏప్రిల్-జులై, ఆగస్టు-నవంబర్, డిసెంబర్-మార్చి కాలానికి ఒక్కో సిలిండర్ చొప్పున ఏడాదికి మూడు




ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏవైనా సమస్యలుంటే 1967 టోల్‌ఫ్రీ నంబరకు ఫోన్ చేయొచ్చని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధిమీనా సూచించారు. కూటమి ప్రభుత్వం హయాంలో పేదల జీవితాల్లో వెలుగులు: ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్. కూటమి ప్రభుత్వం హయాంలో పేదల జీవితాల్లో వెలుగులు నింపే లక్ష్యంతో సూపర్-6లో భాగంగా వరుసగా పథకాలను అమలుచేస్తున్నట్లు విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. దీపం-2 పథకం కింద గ్యాస్ సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లోనే లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమవుతుందన్నారు. పథకాన్ని అత్యంత పారదర్శకంగా అమలుచేసేందుకు, ఎక్కడా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, దుర్వినియోగానికి ఆస్కారం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే సిలిండర్‌కు వెచ్చించిన సొమ్ము జమవుతుందన్నారు. దీపం-2 పథకం అమలుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ. 2,684 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ప్రధాని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఇప్పటికే పెంచిన పెన్షన్ మొత్తాన్ని అందించడం జరుగుతోందని, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని కూడా ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కూడా అమల్లోకి రానుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం (దీపం-2) అమలు విధానాన్ని విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య లబ్ధిదారులకు వివరించారు.

### పెన్షన్ల పంపిణీలో భాగస్వాములైన అధికారులు, ప్రజాప్రతినిధులు:

దీపం-2 పథకం ప్రారంభోత్సవం అనంతరం ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్.. డీఆర్‌డీఏ అధికారులతో కలిసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్‌టీఆర్ భరోసా కింద జిల్లాలో 2,31,961 పెన్షనర్లకు రూ. 97.93 కోట్ల మేర పంపిణీకి సంబంధించిన కార్యక్రమం శుక్రవారం ఉదయం ఆరు గంటలకే ప్రారంభం కాగా.. జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య, డీఎస్‌వో ఎ.పాపారావు, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, కార్పొరేటర్లు ముమ్మినేని ప్రసాద్, సీహెచ్ ఉషారాణి, హెచ్‌పీ గ్యాస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డిఏ బకాయిలు ఒకే విడత ఏక మొత్తంలో చెల్లించాలి

### సిపిఎస్ ఉద్యోగులకు పెన్షనర్లకు విడతల్లో చెల్లించడం సరికాదు

### స్టేట్ టీచర్స్ యూనియన్ కరీంనగర్



కరీంనగర్/నవంబర్ 01(జనం రిపోర్టర్): డిఏ బకాయిలు ఒకే విడత ఏక మొత్తంలో చెల్లించాలని,ఐదు డిఏ లకు ఒకే డీ ఏ ను మంజూరు ఇవ్వడం బాధాకరమని పిఆర్ శ్రీనివాస్,కట్టా రవీంద్రాచారిలు అన్నారు.ప్రతి ఆరు నెలలకు ఒకసారి విధిగా మంజూరు చేయవలసిన కరువు బత్యాన్ని ఆలస్యంగా మంజూరు చేయడం,ఐదు డిఏ లకు ఒకే డీ ఏ ను మంజూరు ఇవ్వడం బాధాకరమని, డీఏ బకాయిలు అందరికీ ఒకే విడతలో ఏక మొత్తంగా చెల్లించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్ శ్రీనివాస్,కట్టా రవీంద్రాచారిలు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు మరియు పెన్షనర్లకు సంబంధించి విడతలవారీగా 17 విడతల్లో చెల్లించడం దారుణమని ఇన్ స్టాల్ మెంట్ ప్రక్రియలోకి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను నెట్టి వేయవద్దని వారు కోరారు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినందున వెంటనే మరో రెండు డీయేలను సత్వరం మంజూరు చేయాలని,ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమం ప్రభుత్వ బాధ్యతగా భావించాలని వారు పేర్కొన్నారు.

### ఇంటికి దీపం ఇల్లాలు నారా చంద్రబాబు నాయుడు

# ఎప్పుడు మహిళా పక్షపాతి

### ఆంధ్ర రాష్ట్రానికి చీకట్లు పోయి కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే దీపావళి పండుగ వచ్చేసింది

### ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, /నవంబర్ 01(జనం రిపోర్టర్): నందిగామ పట్టణం పాత బస్టాండ్ బాబు జగజీవన్ రామ్ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం నాడు అధికారులు మరియు ఎన్డీఏ కూటమినేతలతో కలిసి దీపం పథకం - 2 ను ప్రారంభించి లబ్ధిదారులకు ఉచితముగా మూడు గ్యాస్ సిలిండర్లను అందజేసిన శాసనసభ్యులు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఈరోజు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులను చూడగానే చాలా సంతోషం కలిగింది ఏ విషయమైనా ఉపాధ్యాయులు చాలా స్పష్టముగా వివరించగలరు. దేశమంతటా దీపావళి నిన్న వస్తే ఆంధ్ర రాష్ట్రానికి ముందుగానే వచ్చేసింది కూటమి ప్రభుత్వ హామీలో భాగంగా ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకానికి ఉచితముగా మూడు గ్యాస్ సిలిండర్లను ప్రకటించిన నాడే దీపావళి పండుగ వచ్చేసింది. అధికారంలోకి రాగానే మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చెప్పి ఈరోజు కూటమి ప్రభుత్వం అధినేత నారా చంద్రబాబునాయుడు అమలులోకి



తీసుకువచ్చారు. నందిగామ నియోజకవర్గం మొత్తం మీద 70 వేల గ్యాస్ కనెక్షన్లు ఉన్నవారికి ఉచితంగా ఈ మూడు సిలిండర్లు ఇవ్వడం జరుగుతుంది. ప్రతి ఒక్కరికి విన్నవించే విషయం ఏదైనా సమయం దాటిన తర్వాత ఏమి చేయలేము ప్రతి ఒక్కరు కాలాతీతం అవ్వకుండానే రిజిస్ట్రేషన్లు నమోదు చేయించుకోండి. రాష్ట్ర ప్రభుత్వం ఈ పూర్తి భారాన్ని భరిస్తూ ఇప్పటికే 847 కోట్ల రూపాయలు ఈ పథకానికి నిధులు కేటాయించి ఖర్చు చేయడం జరిగినది. రాష్ట్ర మహిళలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నారా చంద్రబాబు నాయుడు మహిళలకు ఎప్పుడు పెద్దపీట వేస్తారు. కోటి మంది సభ్యులతో డ్వాక్రా వ్యవస్థను రాష్ట్రానికి తీసుకువచ్చిన వ్యక్తి నారా చంద్రబాబునాయుడు. వంటింటికే పరిమితమైన మహిళను వంట ఇల్లు దాటి ఈనాడు బ్యాంకుల దిశగా అడుగులు వేసి దరఖాస్తులను సైతం త్వరితగతిన పూర్తి చేసే విధంగా మహిళలను తీర్చిదిద్దిన పుణ్యం నారా చంద్రబాబునాయుడు కు దక్కుతుంది. తన తల్లి పడిన కష్టాలను చూసిన నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ఏ మహిళా కూడా ఇటువంటి కష్టాలు పడకూడదని తొలిసారి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దీపం పథకం 1 కింద గ్యాస్ కనెక్షన్లను తీసుకువచ్చారు. గతంలో గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా ఇస్తే ఇప్పుడు మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వడానికి ముందుకు వచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. రేపు మీరు తొలిసారిగా ఏదైనా వంటకం చేసే ముందుగా నారా చంద్రబాబునాయుడు, నరేంద్ర మోడీ,కొణిదల పవన్ కళ్యాణ్ ను గుర్తు తెచ్చుకొని వంటకం పూర్తి చేసి దేవునికి నైవేద్యంగా పెట్టాలని కోరుకుంటున్నాను. సూపర్ సిక్స్ హామీలలో మొదటి హామీ పెన్షన్ పెంపుదల వస్తూ వస్తూనే బాబు వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచారు. ఈరోజు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నారు. ఉచిత ఇసుకను తీసుకువచ్చి ప్రతి ఒక్క కార్మిక సామాన్య పేద వర్గాల వారి బ్రతుకులలో ఆనందాలను తీసుకువచ్చారు నారా చంద్రబాబు నాయుడు. అతి కొద్ది రోజుల్లోనే ఉచిత బస్సు ప్రయాణం కూడా రానున్నదని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య తెలియజేశారు.

## శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి గుడి అభివృద్ధి కి నాలుగున్నర కోట్లు కేటాయిస్తాం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్





గోపాలపురం/నవంబర్ 01(జనం రిపోర్టర్): గోపాలపురం నియోజకవర్గం ద్వారక తిరుమల మండలం ఐ ఎస్ జగన్నాధపురం గ్రామంలో వేంచేసి ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆలయాన్ని సందర్శించి, దర్శించుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వేద పండితులతో ప్రత్యేక పూజా, హోమయజ్ఞం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు,ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ టూరిజం మినిస్టర్ శ్రీ కందుల దుర్గేష్ గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ జిల్లా జనసేన ప్రెసిడెంట్ కోటికలపూడి గోవిందరావు నారా శేషు జిల్లా ప్రధాన కార్యదర్శి కారాటం సాయి జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు...

## టీడీపీ సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన

### నియోజవర్గ ఇంచార్జ్ రామరాజు



మొగల్తూరు /నవంబర్ 01(జనం రిపోర్టర్): తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన లభిస్తోందని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని జెట్టిపాలెం గ్రామంలో నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. టీడీపీ కార్యకర్తలు పార్టీ సభ్యత్వం తీసుకోవడం వల్ల పార్టీ పరంగా అందే సహకారాన్ని ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో మండల టీడీపీ అధ్యక్షులు గుబ్బల నాగరాజు, వాతాడి ఉమా, పాలా రాంబాబు, కట్టా సత్యనారాయణ, కట్టా నాగూర్, కుక్కల రవి తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాస దీపారాధన పుణ్యఫలం




రేపల్లె /నవంబర్ 01(జనం రిపోర్టర్): సమరసత సేవా ఫౌండేషన్ రేపల్లె మండల విస్తృత సమావేశం రేపల్లె గూని వారి పాలెం శ్రీ రామాలయం వద్ద మండల కన్వీనర్ పేరం కోటేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగింది ముఖ్య అతిథి జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు మాట్లాడుతూ హిందూ ధర్మ రక్షణ కోసం గ్రామ ధార్మిక సమితుల సభ్యులకు అవగాహన కలిగించటం కోసం గ్రామ ధార్మిక సముతుల సందర్శన జరగాలని నెలరోజుల పండుగ కార్తీక మాసం లో దీపారాధన పుణ్యఫలప్రదమని కార్తీక పౌర్ణమి 15వ తేదీ సామూహిక హారతులు, వెన్నెల లో పాలు కాసి ప్రసాదం గా స్వీకరిస్తే అమృతం సమానం అని తెలిపారు నెలలో 9వ తారీకు రెండవ శనివారం సత్సంగం మరియు 12,26 తేదీలు ఏకాదశి నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు 10వ తేదీ నుండి 20వ ధర్మ రక్షా దినోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పరియోజన ప్రముఖ్ పడమట వెంకటేశ్వరరావు మహిళా కన్వీనర్ డొక్కు లక్ష్మీ మాధవి, శొంఠి బాబురావు గూడవల్లి కుటుంబరావు ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ మోర్ల పాములు మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం



**రేపల్లె /నవంబర్ 01(జనం రిపోర్టర్):** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసిన పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయమని బిజెపి పట్టణ అధ్యక్షుడు అన్నసాయి అన్నారు శుక్రవారం పాతపట్నంలోని అంకమ్మ చెట్టు వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్రాసు రాష్ట్రంలో విలీనమై ఉన్న తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజులు ఆహ్వాన నిరాహార దీక్ష చేసిన గొప్ప నాయకుడు పొట్టి శ్రీరాములు అన్నారు తొలుత ఆంధ్ర ప్రదేశ్ గా అవతరించిన అనంతరం కర్నూలు జిల్లాను రాజధానిగా చేస్తూ అప్పటి నాయకులు ఏర్పాటు చేశారు అనంతరం కర్నూలు నుండి హైదరాబాదుకు రాజధాని తరలి వెళ్ళింది.పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసిన బిజెపి నాయకులు సభ్యులు మద్రాస్ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు మనకు ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజులు ఆమరణ నిరాహార నిరాహార దీక్ష చేసి అమరజీవి అయినా పొట్టి శ్రీ రాములు గురించి మనం ఎంత చెప్పుకున్నా తక్కువే అలాంటి మహనీయులను స్మరిచ్చుకుంటూ ఈరోజు పూలమాలలు వేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రేపల్లె టౌన్ ప్రెసిడెంట్ అన్నం సాయి రామరాజు మాణిక్యరావ్ వరప్రసాద్ నాగ లీల శివరాం ప్రసాదు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల జీవితాలకు భోరసాగా కూటమి ప్రభుత్వం

ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి



**కనిగిరి /నవంబర్ 01(జనం రిపోర్టర్):** పేదల జీవితాలకు భరోసాగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు.గార్లపేట రోడ్డులో గల సచివాలయం 1 లో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ 2.0 పథకాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన గ్యాస్ సిలిండర్ల ధరల నుంచి మహిళలకు ఊరట కల్పించేందుకు దీపం 2.0 పథకం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.సూపర్ 6 ఎన్నికల హామీలో భాగంగా ఉచితంగా ఏడాదికి 3 సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

## పొట్టి శ్రీరాములు జీవితం అందరికీ ఆదర్శం: కందుల



**పొన్నూరు /నవంబర్ 01(జనం రిపోర్టర్):** ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం అనగానే మన మదిలో గుర్తు వచ్చే మహానుభావుడు అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు జాతి కోసం సర్వతోముఖాభివృద్ధి కోసం ఆ పుణ్య మూర్తి ప్రాణార్పణతో ఏర్పడిన మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం అనీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ అన్నారు. శుక్రవారం తెనాలి మరిస్ పేట ఆయన నివాసం వద్ద మాట్లాడుతూ ఆనాటి కాలమాన పరిస్థితుల్లో తెలుగువారిని ద్వితీయ శ్రేణి పౌరులుగానే మద్రాస్ ప్రెసిడెన్సీ లి పరిగణించేవారు. ఈ వివక్షను భరించలేక పొట్టి శ్రీరాములు ఆమరణ నిరహార దీక్ష చేపట్టి ప్రాణాలను పరంగా పెట్టి తెలుగువారిలో చైతన్యం తెచ్చి ఆంధ్రపదేశ్ రాష్ట్రాన్ని సాధించిపెట్టారు . ఆంధ్రపదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు అనీ కందుల వేణు వర్ధన్ తెలిపారు.

## గోదావరిఖని 31వ. డివిజన్‌లో కుంగి పోయిన రోడ్డు ప్రదేశాన్ని పరిశీలించిన అధికారులు......



**రామగుండం/నవంబర్ 01(జనం రిపోర్టర్):** రామగుండం: నవంబర్ 01.గోదావరిఖని పట్టణం శివాజీ నగర్ 31వ. డివిజన్ ప్రధాన కూరగాయల మార్కెట్‌ను ఆనుకొని ఉన్న మురికి కాలువ పక్కనే ఉన్న సిమెంటు రోడ్డు కుంగి పోయింది. గత కొద్దిరోజుల నుంచి మురికి కాలువ ప్రమాదకరంగా మారడంతో పక్కనే ఉన్న రోడ్డు కొద్ది కొద్దిగా పగుళ్లు చూపుతుంది. ఇటీవల ఒక్కసారిగా కూలిపోవడంతో ఈ వైపునకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మురికి కాలువ పక్కన ఉన్న రోడ్డు కుంగి పోవడంతో భారీ జేసీబీ యంత్రం కాలువలో పడిపోయింది. దీంతో విషయం తెలుసుకున్న రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు కార్పొరేషన్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మహంకాళి స్వామి, తిప్పారపు శ్రీనివాస్ రోడ్డు కుంగిపోయిన ప్రదేశాన్ని పరిశీలించారు. వీలైనంత త్వరగా మురికి కాలువ, రోడ్డు నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. ఇలాగే అయితే పక్కనే ఉన్న నిర్మాణాలకు ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నేతలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్య చాలా రోజుల నుంచి ఉందని, దీనికి వెంటనే శాశ్వత నిర్మాణాలు చేసి పరిష్కరించాలని ప్రజా ప్రతినిధులు, అధికారులకు విన్నవించారు. త్వరగా నిర్మాణాలు చేస్తామని అధికారులు పేర్కొన్నారు.



## వైసిపి నాయకులు వేణుగోపాల్ పరామర్శించిన అంబటి







**పొన్నూరు /నవంబర్ 01(జనం రిపోర్టర్):** గుంటూరు జిల్లా పెదకాకాని గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు తాడిబోయిన వేణుగోపాల్ ఇటీవల ప్రమాదానికి గురయ్యారు. శుక్రవారం పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆ పార్టీ శ్రేణులతో కలిసి తాడిబోయిన వేణుగోపాల్ గృహానికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. గ్రామ సర్పంచ్ గోళ్ళ స్వరూప శ్యామ్ , చాగంటి మురళీమోహన్ రెడ్డి,ఉయ్యూరు సతీష్ రెడ్డి, ఆలపాటి రాఘవ గారు, సుంకర కృష్ణా రెడ్డి, ఎంపీటీసీ లతీఫ్ , మాజీ ఎంపీటీసీ నజీర్ ,కుక్కల రాంప్రసాద్, నంబురు శివారెడ్డి ,కారంకి వెంకటేశ్వరరావు, వార్డు మెంబర్ షేక్ ఆరిఫ్ , భాను కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులతో దీపావళి వేడుకలు జరుపుకున్న మంత్రి పొన్నం



**కరీంనగర్ /నవంబర్ 01(జనం రిపోర్టర్):** గత 10 సంవత్సరాలుగా ఓపెన్ మార్కెట్ లో అనేకంగా ధరలు పెరిగినప్పటికీ విద్యార్థుల మెస్ చార్జీలు పెరగలేదు.బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా నేను విద్యార్థి నాయకుడిగా పిల్లలకు మెస్ చార్జీలు,కాస్మొటిక్ చార్జీలు పెంచాలని ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడం జరిగిందని మంత్రి పున్నం ప్రభాకర్ అన్నారు. వెంటనే వారు స్పందించి డైట్ చార్జీలు 3 నుంచి 7వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ.950 నుంచి రూ.1330కు పెరిగింది.8 నుంచి 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు రూ.1100 నుంచి రూ.1540కు పెరిగింది.ఇంటర్ నుంచి పీజీ వరకు విద్యార్థినీ విద్యార్థులకు రూ.1500 నుంచి రూ. 2100కు పెంపు,కాస్మొటిక్ చార్జీలు 3 నుంచి 7వ తరగతి విద్యార్థినులకు రూ.55 నుంచి రూ.175కు పెంపు.8 నుంచి 10వ తరగతి విద్యార్థినులకు రూ.75 నుంచి రూ.275కు పెంపు.బాయ్స్ 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు రూ.62 నుంచి 150కు పెంపు,8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.62 నుంచి రూ.200కు పెరిగింది.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా భారీగా ధరలు పెంచడం జరిగింది.విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడు ధర్నాలు చేసి ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచి ధరలు పెంచుకునే వాళ్ళం.అధికారంలోకి వచ్చిన తరువాత మెస్ చార్జీలకు పెంపు తో పాటు ఆ బిల్లులు నాణ్యత గల వస్తువులు సరఫరా చేయడానికి బిల్లులు గ్రీన్ ఛానెల్ ద్వారా చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుంటున్నారని అన్నారు.7 లక్షల 65 వేల మందికి లాభం జరుగుతుంది.19 వేల ప్రమోషన్లు ,35 వేల బదిలీలు చేపట్టినం.దశాబ్ద కాలంగా మోడల్ స్కూల్ బదిలీలు లేకుండే ప్రస్తుతం వారి బదిలీలు చేపట్టాం.జాతీయ ,రాష్ట్ర స్థాయిలో ఆటల్లో రాణించేలా విద్యార్థులను స్పోర్ట్స్ టీచర్ తీర్చిదిద్దాలి.త్వరలోనే ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్స్ వస్తున్నాయి... స్పోర్ట్స్ మైదానాలు వస్తున్నాయి. అన్ని సౌకర్యాలను ఉపయోగించుకుని మీ ఊరికి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మంత్రి పున్నం ప్రభాకర్ విద్యార్థులను కోరారు.కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,గ్రంథాలయ కమిటీ చైర్మన్ సత్తు మల్లేష్ ,జగిత్యాల మున్సిపల్ చైర్మన్ ,కార్పొరేటర్లు , ఆర్సివో అంజలి ,ప్రిన్సిపాల్ వేణుగోపాల్ , గురుకుల సిబ్బంది కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ ముఖ్య నేతలు పాల్గొన్నారు.



# మద్యం దుకాణాల తనిఖీ



**రేపల్లె /నవంబర్ 01(జనం రిపోర్టర్):** బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలం గురువారం మధ్యాహ్నం నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మార్టురి.శ్రీరామ్ ప్రసాద్ నిజాంపట్నం లోని మద్యం దుకాణం నందు ఆకస్మికంగా తనిఖీ స్ట్ చేశారు. మద్యం %వీ.=ూ% ధరలకే అమ్ముతున్నారా ? లేదా అని తనిఖీ చేశారు. అదేవిదంగా షాపులను నిబందనలకు అనుగుణంగా ఏర్పాటు చేసింది పరిశిలించారు . షాపు యజమానులకు మద్యం %వీ.=ూ% ధరలకే అమ్మాలని ,లూజుగా మద్యాన్ని అమ్మరాదని ,అనధికారకంగా ఎటువంటి మద్యం అమ్మకాలు జరపరాదని సూచించారు. అంతే కాకుండా సమయపాలన పాటించడం తో పటు ఇతర ప్రభుత్వ నిబంధనలు అన్నిటిని పాటించాలని సూచించారు.

## సమగ్ర కుటుంబ సర్వే పై ఆదనపు కలెక్టర్ ఆరా..



**కరీంనగర్ /నవంబర్ 01(జనం రిపోర్టర్):** రామడుగు మండలం వెధిర గ్రామంలో శుక్రవారం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఆకస్మికంగా పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామంలో తాసిల్దార్ వెంకటలక్ష్మి రెవెన్యూ సిబ్బందితో కలిసి సమగ్ర కుటుంబ సభ్యుల ఇంటి నెంబర్ల జారీ ప్రక్రియలో గ్రామంలో పర్యటించారు.వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తాసిల్దార్ వెంకటలక్ష్మి ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మల్లికార్జున్ కారోబార్ పన్యాల అశోక్ రెడ్డి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జ్ఞానవంతులుగా జీవించడమే నిజమైన దీపావళి....

సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల- నగేష్ లు....



**రామగుండం/నవంబర్ 01(జనం రిపోర్టర్):** మనిషి చింతనలకు కారణమయ్యే ప్రతి దుష్ట ఆలోచనను విడనాడి మనిషి అశాంతికి కారణమయ్యే కోరికను జయించి జ్ఞానవంతుడుగా జీవించడమే నిజమైన దీపావళి అని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల- నగేష్ లు అన్నారు. ఈ మేరకు గురువారం రాత్రి సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో... రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్ అన్నపూర్ణ కాలనీలో బౌద్ధ ధమ్మ దివపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బుద్ధుని విగ్రహం వద్ద దీపాలు వెలిగించి, పూలతో ప్రత్యేక అలంకరణ చేసి బుద్ధవందనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దుఃఖాన్ని జయించి, శాంతి మార్గం అనుసరించడమే నిజమైన వెలుగని, ఒకరి మరణాన్ని పండుగ చేసుకునేది ఎప్పటికీ జ్ఞానం కాదని అన్నారు. సిద్ధార్థ గౌతముడు జ్ఞానోదయం పొంది 'బుద్ధుడు 'గా మారిన తరువాత కపిలవస్తు నగరానికి మొదటిసారి అశ్వయుజ మాసం బహుళ చతుర్ధశి రోజున రావడం జరుగుతుందని, ఆ రోజు అమావాస్య కావడంతో బుద్ధుడు నడిచి వచ్చే దారి వెంట కపిలవస్తు ప్రజలు దీపాలు వెలిగించి బుద్ధునికి స్వాగతం పలికారని తెలిపారు. అప్పటినుంచి మన దేశంలో అశ్వయుజ బహుళ చతుర్థశి నాడు బౌద్ధ ధమ్మ దీపావళి వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ దీపావళి మనలో మూఢ నమ్మకాలతో నిండిన అంధత్వాన్ని పోగొట్టి మెరుగైన సంఘం కోసం జ్ఞానం సంపాదించిన బుద్ధ భగవానుడు మాదిరి మనందరం చీకటి ప్రపంచంలో నుంచి వెలుగును ప్రసాదించే శాస్త్రీయ విజ్ఞానం వైపు వచ్చేలా జ్ఞాన సిద్ధి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ ఎన్ టి పి సి కమిటీ సభ్యులు చీమల ఆనంద్, చందనగిరి శివప్రసాద్, ఆత్రం హరీష్, ఉట్నూరి మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి విశ్రాంత ఉద్యోగుల జీవన్ ప్రమాణ లైఫ్ సర్టిఫికెట్ సమర్పణ కార్యక్రమం....



**రామగుండం/నవంబర్ 01(జనం రిపోర్టర్):** సింగరేణి విశ్రాంత ఉద్యోగులు, అధికారులు వారి పెన్షన్, కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం పొందాలంటే, వారు ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో జీవన్ ప్రమాణ లైఫ్ సర్టిఫికెట్ తో పాటు, సీపీఆర్ ఎం ఎస్ మెడికల్ లైఫ్ సర్టిఫికెట్స్ పెన్షన్ కొరకు సీఎంపిఎఫ్ సంస్థ,మెడికల్ రెన్యువల్ వరకు మీ సేవ, ఇంటర్నెట్ కేంద్రాల నుంచి బయో మెట్రిక్ వేలి ముద్రల మెషిన్ ద్వారా సమర్పించాలి, కొన్ని సార్లు మీ సేవ కేంద్రాలలో సాంకేతిక లోపాల వలన లైఫ్ సర్టిఫికెట్ జెనరేట్ కాకపోవడంతో పెన్షన్ ఆగిపోయిన ఘటనలు ఉన్నాయి.కానీ ప్రస్తుతం జీవన మొబైల్ యాప్ ద్వారా కూడా లైఫ్ సర్టిఫికెట్ ఫేస్ అతేంటికేషన్ విధానం ప్రవేశపెట్టిన తరువాత మేడ్చల్ ,మల్కాజి గిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ సుప్రభాత్ టౌన్ షిప్ లో నివసిస్తున్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ ఆధ్వర్యంలో జీవన్ ప్రమాణ లైఫ్ సర్టిఫికెట్ లను మొబైల్ ఆప్ ద్వారా సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజా నర్సు, సత్యనారాయణ, కొట్టే సత్యనారాయణ, ఎం.సత్యనారాయణ, ప్రతాప్ సింగ్, వెంకట్ రెడ్డి, సర్జిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలంతా మరో పోరాటానికి సిద్ధం కావాలి



**హసన్ పర్తి మండలం /నవంబర్ 01(జనం రిపోర్టర్):** హసన్ పర్తి మండలంలోని ఎర్రగట్టు దేవస్థానం కళ్యాణ మండపంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్పి జిల్లా నాయకులు మేకల రమేష్ మాదిగ అధ్యక్షతన మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా మహాజన సోషలిస్టు పార్టీ ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సారథ్యంలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ లక్ష్యమే ధ్యేయంగా 30 ఏళ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేసి భారతదేశంలోని అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు ద్వారా ఏడుగురు జడ్జిల ధర్మాసనం తో కూడిన న్యాయమూర్తి చంద్ర చూడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తుల చేత ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ న్యాయబద్ధమైనదని జడ్జిమెంట్ వెలువడడం జరిగింది ఆగస్టు ఒకటో తారీకున వచ్చినటువంటి జడ్జిమెంట్ ను ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నిండు అసెంబ్లీ సమావేశంలో నేనే ఈ రాష్ట్రంలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అమలు చేస్తానని మాట ఇవ్వడం జరిగింది కానీ కమిటీల పేరా కాలయాపనతోని వర్గీకరణ అమలు చేయకుండానే మొన్నటికి మొన్న డీఎస్సీ నియామకాల ఉత్తరువులను ఇవ్వడం జరిగింది అంటే రేవంత్ రెడ్డి మాల సామాజిక వర్గానికి తలవంచి మనం కష్టపడి తెచ్చుకున్న సుప్రీంకోర్టు ధర్మసానాన్ని పక్కనపెట్టి అమలు చేయకుండా జాప్యం చేయడం వలన జిల్లాలోని మాదిగ మాదిగ ఉప కులాలు మరియు రాజకీయ పార్టీలకు అతీతంగా ఈనెల 4వ తారీఖున జరగబోవు మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి ఉమ్మడి జిల్లాలోని అన్ని పార్టీల మాదిగ రాజకీయ నాయకులు మరియు మేధావులు డాక్టర్స్ లాయర్స్ నిరుద్యోగులు కవులు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని రేవంత్ రెడ్డి మీద యుద్ధం చేసి వర్గీకరణ అమలు చేయించడంలో మాదిగలమంతా మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు తాళ్ల రమేష్ మాదిగ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బోడ యుగంధర్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జన్ను రవీందర్ మాదిగ, సివిల్ కాంట్రాక్టర్ బొక్క కుమార్ మాదిగ, ఎంఎస్పి జాతీయ నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సంగాల విక్టర్ బాబు మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ, కారోబార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాతర సదానందం మాదిగ, మాజీ సర్పంచ్ ఆకారపు లింగస్వామి మాదిగ, బిఆర్ఎస్ డివిజన్ ఉపాధ్యక్షులు ఇమ్మడి రాజేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బొక్క సాంబరాజు మాదిగ, ఎంఎస్పి మండల నాయకులు నమిండ్ల సూర్యం మాదిగ, దేవన్నపేట ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు నందిపాక అరవింద్ మాదిగ, అనంతసాగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామంచ ఐలయ్య మాదిగ, నాగారం గ్రామ నాయకులు మేకల రమేష్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పుల్ల జార్జి మాదిగ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు గిన్నారపు రవీందర్ మాదిగ, ముచ్చర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టెల భరత్ మాదిగ, ఎంఎస్పి నాయకులు మంద వీరస్వామి మాదిగ, ఇమ్మడి ఎల్ల స్వామి మాదిగ, జన్ను కిషన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన ఎం డి ఆర్ ఫౌండేషన్





**పటాన్చెరు నియోజకవర్గం/నవంబర్ 01(జనం రిపోర్టర్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పట్టణంలో సమాజ సేవ పట్ల నిత్యం తమదైన శైలిలో సేవలు నిర్వహిస్తున్నటువంటి ఎండిఆర్ ఫౌండేషన్ ఈరోజు ఇంకో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. పటాన్చెరువు పట్టణంలో బస్టాండ్ ఆవరణలో బిక్షాటన చేస్తున్న వ్యక్తి అనారోగ్యంతో కిందపడి ఉండడాన్ని గమనించిన కొంతమంది పోలీసులకు సమాచారం అందించగా, అతని గురించి విచారించగా, అతనికి సంబంధించిన వివరాలు ఏమీ తెలియకపోవడంతో, పోలీసు వారు అనాధగా నిర్ధారించినారు, ఎం డి ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అనాధ శవానికి అంతక్రియలు నిర్వహించడం జరిగింది.

## మస్తీపురంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



**అమరచింత వనపర్తి జిల్లా /నవంబర్ 01(జనం రిపోర్టర్):** అమరచింత మండలం మస్తిపురం గ్రామంలో మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలను గ్రామ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యన్న, మునెప్ప కార్యకర్తలు ఏర్పాటుచేసిన కేకు కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి రామన్న కురుమన్న గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దీపావళి పర్వదినం అంటే....

**కరీంనగర్ /నవంబర్ 01(జనం రిపోర్టర్):**

దీపం పరంజ్యోతి స్వరూపిణి.
-దీపావళి అనగా అర్థం దీపాల వరుస.
-వెలుగు అనేది చీకటిని చీల్చి సకల ప్రాణులను నిద్రలేపుతుంది.
-ప్రతి మనిషి జీవితంలో కష్టాలు తొలగి ఏదో ఒక సమయాన.
-వెలుగు రేఖలు ప్రసరిస్తాయి.
-వెలుగు సంతోషకారకం- చీకటి కష్టకారకం.
-జీవితమంటేనే చీకటి వెలుగుల కలయిక
-మనిషి అజ్ఞానంలో నుంచి విజ్ఞాన వైపు పయనించాలి.
-జ్ఞానం అవివేకాన్ని తొలగించినట్లే.
-వెలుగు చీకట్లను పారదోలుతుంది.



-దీపం అమృత తత్వం కలిగి ఉంటుంది.
-చీకటి అనగా అర్థం అజ్ఞానానికి సంకేతం.
-వెలుగు అనగా అర్థం విజ్ఞానానికి సంకేతం.
-విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగ దీపావళి.

-పోరండ్ల రాజేశం

# దీపావళి అంటే వరుసదీపాలు వెలిగించడం...



టపాసులు పేల్చి వాతావరణం కాలుష్యం చేయడం కాదు

సంతోషం,ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ,పంటలకు స్వాగతం పలకడం కాదా..!

టపాసులు కాల్చే వాళ్లని,తయారీకి అనుమతించే ప్రభుత్వాలను బోనులో నిలపాలి.

వడ్డేపల్లి మల్లేశం

కరీంనగర్ **/నవంబర్ 01(జనం రిపోర్టర్):** ప్రతి పండుగకు పౌరాణికంగా శాస్త్రీయంగా మానవతా విలువల పరంగా పునాదులు ఉన్నట్లే దీపావళి పండుగ కూడా గొప్పగా జరుపుకోవడానికి అనేక చారిత్రక పౌరాణిక పర్యావరణ సంబంధమైన కారణాలను వెతకాల్సిన అవసరం ఉంది. భిన్న అభిప్రాయాలను వ్యక్తం చేసే సమూహాలు పలు కథనాలను వర్ణించి అందుకోసమే పండుగ జరుపుతున్నట్లుగా తెలియజేస్తున్న తరుణంలో వాటికి సైదాంతిక చారిత్రక శాస్త్రీయ పునాదులు లేకపోయినప్పటికీ ఇతరుల అభిప్రాయాలను గౌరవించాలనే కారణంగా పండుగలు గొప్పగా జరుపుకోవడాన్ని మనం గమనిస్తూ ఉన్నాము. అయితే శాస్త్రీయ మైనటువంటి ఆధారాలు ఉన్నప్పుడు కనీసం ఆ రకంగా నైనా ఆధునిక ధోరణులు జీవన విలువలు ప్రకృతిని పరిరక్షించుకునే సందర్భాలను ఎత్తిచూపుకోవాల్సిన అవసరం మన మీద ఉన్నది. ఆ రకంగా దీపావళి పండుగకు సంబంధించి పలు కోణాలలో చర్చించుకోవడం ముదావహం .భూదేవికి వరాహ స్వామికి జన్మించినటువంటి నరకాసురుడు అనివార్యమైతే తన తల్లి చేతిలో మరణిస్తాను కానీ శ్రీహరి చేతిలో మరణం లేకుండా వరాన్ని తన తల్లితోనే పొందడం వలన అవకాశాన్ని నరకాసురుడు ఉపయోగించుకుని దేవలోకాన్ని మునులను ప్రకృతిని యావత్తు తన ఆగడాలతో హింసించిన సందర్భాలను శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లగా మంచిని కాపాడి చెడును తుంచే ప్రయత్నంలో భాగంగా నరకాసురుని చంపడానికి శ్రీకృష్ణుడు తన భార్య సత్యభామ వెంటతీసుకెళ్లాడు. యుద్ధంలో సత్యభామ చేత చంపించినట్లు ఆశ్వయుజ బహుళ చతుర్దశి నాడు న రకాసురుని పీడ విరగడైనందుకు అన్ని ఇండ్లలోను విశ్వమంతా దీపాలు వెలిగించి తమ ఆనందాన్ని వ్యక్తం చేసినట్లు అప్పటినుండి ప్రతి ఏటా దీపావళి ఆనవాయితీగా నిర్వహిస్తున్నట్లుగా పౌరాణిక కథ సారాంశం . సుమారు 50 సంవత్సరాల కు పూర్వం ఉన్నటువంటి పాఠ్యపుస్తకాలలో దీపావళి అంటే దీపాల వరుస అని , నరకాసురుని సంహరించినందుకు సంతోషంగా పండుగ జరుపుకుంటారని , వర్షాకాలం శీతాకాలం మధ్యన సంధి కాలంలో ఈ పండుగ వస్తుందని వాతావరణం అంతా చిత్తడిగా ఉంటుందని అనేక క్రిమి కీటకాలు దోమలు ఈగలతో తలడిల్లుతున్న సందర్భంలో టపాసులు పేల్చడం వలన వాతావరణం శుద్ధి అవుతుందని అన్ని క్రిమి కీటకాలు చనిపోతాయని చదువుకున్నది నాటి సారాంశం.అయితే ఇందులో ఎంత వాస్తవం ఉందో తెలియదు కానీ ప్రతి సంవత్సరం కూడా టపాసులు ఊహించని స్థాయిలో పేల్చుతున్న కారణంగా పర్యావరణం మొత్తం నాశనమై ప్రాణవాయువు కరువై వాతావరణమంతా వేడెక్కి అనేక రోగాల బారిన పడుతున్న విషయాన్ని మనం గమనించవలసిన అవసరం ఉన్నది. యిందు కోసమేనా మనం దీపావళి జరుపుకునేది అనీ ఎవరికి వారి మీ ప్రశ్నించుకోకపోతే భవిష్యత్తు మరింత గందరగోళానికి దారి తీయవచ్చు. ఢిల్లీ నగరంలో పరిశుభ్రమైన వాయువు దొరకక ఆక్సిజన్ కొరవడి వాయు కాలుష్యం ఏర్పడుతున్నది. ప్రతి సంవత్సరం అనేక రోజులపాటు ఈ రకంగా ముఖ్యంగా ఢిల్లీలో గమనించినట్లయితే కారణాలు పరిశీలిస్తే పంజాబ్ హర్యానా హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలలో పండించిన పంట కొయ్య కాలును కాల్చడం వలన పొగ ఆకాశంలోకి చేరి గాలిలో కలిసిపోయి ఆ ప్రాంతమంతా ముఖ్యంగా ఢిల్లీ నగరాన్ని అద్వాన స్థితిలోకి నెట్టుతున్న విషయాన్ని ఇప్పటికీ పాలకులు ప్రజలు రైతులు ఆలోచించకపోతే ఇంతకు మించిన మూర?త్వం మరొకటి ఉండదు . వాస్తవంగా నరకాసురుని చంపిన సందర్భంలో దీపాలు వెలిగించి పండుగ నిర్వహించుకున్నారు కానీ టపాసులు పేల్చిన దాఖలాలు గాని ఆ ప్రస్తావన కానీ ఎక్కడ కనిపించదు. అసలు దీపావళి అంటేనే దీపాల వరస అనే నిర్వచనం ఉన్నది కనుక దీపాలను వెలిగించుకోవడం ద్వారా చీకటిని తరిమేసి వెలుతురును ప్రసరింప చేయడం ద్వారా అది విజ్ఞానానికి, చురుకుదనానికి, పురోగతికి, మార్పుకు , అంతిమంగా అసమానతలు లేని సమసమాజ స్థాపనకు ఒక దిక్సూచిగా భావిస్తే తప్పులేదు . శివకాశి తో పాటు టపాసులను తయారు చేస్తున్న అనేక సంస్థలు నగరాలలో నిల్వ ఉంచినప్పుడు, తయారు చేస్తున్నప్పుడు అందులో పని చేస్తున్నటువంటి ముఖ్యంగా బాల కార్మికులు వేలాది మంది మృత్యువాత పడుతున్న విషయాన్ని మనం గమనించవచ్చు. ప్రమాద భరితమైన పేలుడు లక్షణం కలిగినటువంటి ఈ భాన సంచాను రవాణా చేస్తున్నప్పుడు, కొనుగోలు చేసి ఇంటికి తీసుకుపోతున్నప్పుడు, నిలువ ఉంచినప్పుడు, ఇతర వాహనాలకు తగిలి ఘర్షణ జరిగినప్పుడు కూడా పేలుడు వలన వేలాదిమంది మృత్యువాత పడడాన్ని గమనిస్తే ఈ పని ఎంత మూర?త్వము పర్యావరణానికి ఎంత నష్టమో ఆలోచించలేని పాలకులున్న ఈ దేశంలో తయారీ సంస్థలకు అనుమతి ఇస్తూనే ఉంటారు సామాజిక బాధ్యతను విస్మరిస్తూనే ఉంటారు.

టపాసులు పెంచడంతో భారీగా దెబ్బతింటున్న వాతావరణం

టపాసులతో ప్రమాదాలలో వేలాదిమంది చనిపోవడం వాటిని కాల్చడం వలన గాలి కాలుష్యం పర్యావరణం అంతా కలుషితం కావడం నిరర్థకమైన ఉత్పత్తిని పెంచడం వలన ఎవరికి ఉపాధి కలిగించకపోగా పండుగ పూట పలు కుటుంబాలలోవిషాధాన్ని నింపుతున్నది నిజం కాదా? కొనుగోలు చేయలేని గడ్డు పరిస్థితుల మధ్యన నలిగిపోయే వాళ్లను కూడా గమనించినప్పుడు ఎవరికి దోహదపడని ఈ పండుగను పూలతో, మామిడాకులతో, పంట దినుసులతో, దీపాలతో పరస్పరం ప్రజల అనురాగం అభిమానాలతో భిన్న మతాల కలయికతో ఆనందాన్ని పంచు కుంటే ఎవరికి అభ్యంతరం లేదు. కానీ ఉమ్మడి పర్యావరణాన్ని నాశనం చేసే అధికారం మనకు ఎవరిచ్చారు. ఈ సందర్భంలో తయారీ సంస్థలతోపాటు ఆ పారిశ్రామికవేత్తలకు అనుమతి ఇచ్చినటువంటి ప్రభుత్వాలను కూడా బోనులో నిలబెట్టినప్పుడు మాత్రమే పర్యావరణాన్ని నాశనం చేసే వారికి తగిన శిక్ష పడుతుంది వాతావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడానికి అవకాశం ఉంటుంది. అనేక కుటుంబాలు అప్పుల పాలై వీధిన పడే ఆస్కారం కూడా లేకపోలేదు . ఇది ఒకరిని మరొకరు అనుకరించడం ద్వారా సంపదను వృధా చేయడమే తప్ప సాధించేది ఏమీ లేదు పైగా ప్రశాంతంగా నిర్మలంగా ఆరోగ్యంగా ఉన్న వాతావరణాన్ని చేజేతులా నాశనం చేసుకోవడం అంటే కొరివితో తల గోక్కో వడమే అవుతుంది. ఈ టపాసులను అమ్మే దుకాణా దారులు ఈ వ్యాపారానికి బదులుగా ఇతర వ్యాపారాలు చేసుకోవచ్చు కానీ ఇది బ్రతుకుదె రువుగా భావించి అమ్మకాలను ప్రారంభిస్తే ప్రమాదము జరుగుతే మొదటికే మోసం అన్న సోయి ఉంటే మంచిది . సుమారు మూడు నాలుగు రోజులపాటు ధ్వని కాలుష్యం వాతావరణ కాలుష్యం తీవ్రమైన శబ్దాలతో అనారోగ్యం కూడా ఏర్పడే అవకాశం ఉన్నటువంటి ఈ టపాసులు బాణసంచా కాల్చే విధానాన్ని ప్రభుత్వం నిషేధించి సామాజిక రాజకీయ బాధ్యతను నిర్వహిస్తే బాగుంటుంది. లేకపోతే పాలకులు ప్రజా క్షేత్రంలో దో షిగా నిలబడవలసి వస్తుంది. రాజకీయపార్టీలు ఈ మధ్యన టపాసులు కాల్చడం రివాజుగా మారింది వెంటనే నిషేధించాలి. ముఖ్యంగా పంటలు చేతికి వచ్చే సందర్భంలో ఈ పండుగ వస్తుంది కానీ ఇటీవలి కాలంలో అకాల వర్షాలతో పంటలు తడిసి వరదల్లో కొట్టుకపోయిన దౌర్భాగ్య పరిస్థితుల మధ్యన రైతులు ఏ రకంగా సంతోషంగా గడపగలరు ఒక్కసారి మనం ఆలోచించాలి. వాళ్లకు మన స్నేహ హస్తాన్ని అందించాలంటే ఆత్మీయతను భరోసాను పంచాలి ప్రభుత్వం కూడా ఆ వైపుగా సహకరించాలి సంతోషానికి టపాసులు బాణసంచాకు ప్రత్యామ్నాయంగా పూలు ఆకులు కాయలు పండ్లు దీపాలు ఆత్మీయతలనీ నిర్వచించుకున్నట్లయితే నిజమైన దీపావళినీ ప్రజలు ఎంతో సంతోషంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుంది. ఒకరిని చూసి మరొకరు అనుకరణ ధోరణిలో అఘాయిత్యాలకు అడ్డదారులకు అక్రమ బాణసంచాను కాల్చడానికి ఇండ్లను కూల్చడానికి అలవాటు పడిన వాళ్లను క్రమంగా మన దారిలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతగానో ఉన్నది. వినాయక దుర్గాదేవి నిమజ్జనాల సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో చేసినటువంటి విగ్రహాలను జలాశయాలలో నిమజ్జనం చేసి ఇప్పటికే ప్రకృతికి స్వచ్ఛమైన నీటికి ద్రోహం చేస్తున్నాము బాణసంచా కాల్చడం కూడా అంతకు మించిన పెద్ద ద్రోహం . మానవత్వం ఉన్న మనుషులమైతే ఈ తప్పులను సవరించుకుందాం....

## స్నిగ్ధ గౌడ్ ను అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్




హసన్ పర్తి మండలం **/నవంబర్ 01(జనం రిపోర్టర్):** హసన్ పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామానికి చెందిన తాళ్ల పెల్లి స్నిగ్ధ గౌడ్ సన్నాఫ్ వెంకటేశ్వర్లు రాష్ట్రస్థాయిలో టైక్వాండో పోటీలు గద్వేల్ జిల్లాలో నిర్వహించడం జరిగింది అందులో అండర్ 17 ఇయర్స్ 68కేజీ విభాగం లో సిల్వర్ మెడల్ సాధించిన తాళ్లపల్లి స్నిగ్ధ గౌడ్ ఎంవైపి-4 ఐబి 9వ తరగతి స్కిల్ స్కిల్ స్ట్రోక్ ఇంటర్నేషనల్ స్కూల్ రామారం గవర్నమెంట్ నుడి ఆర్థిక సహాయం ప్రకటించి,పూల గుచ్చం,శాలుతో సత్కరించి ముందు ముందు పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్ తో రావాలి తల్లి ఆని నిండుగా ఆశీర్వదించిన అభినవ పాపన్న గౌడ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అభినందించారు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లాబార్ ప్రెసిడెంట్ టీ.జీవన్ గౌడ్,కి,వరంగల్ జిల్లా కోర్టు అగప్ జన్ను ఆనంద్ కుమార్ , వరంగల్ జిల్లా గౌడ (గోపా) సంఘం ప్రెసిడెంట్ డాక్టర్.చిర్ర రాజు గౌడ్ , స్కూల్ పిఈటి గద్దల విజయ్,స్కూల్ యాజమాన్యం, తాళ్లపెల్లి కుటుంబసభ్యులు , జయగిరి గ్రామ కాంగ్రెస్,బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల నాయకులు మరియు, భగవాన్ యూత్ సభ్యులు అభినందనలు తెలపడం జరిగింది

## వైకాపా కార్యకర్తను పరామర్శించిన ఎన్ఎస్ఆర్



నార్పల/**నవంబర్ 01(జనం రిపోర్టర్):** మండల కేంద్రంలోని గారబావి కొట్టాల కాలనీలో వైఎస్ఆర్సిపి నాయకులు గూగూడు నారాయణను వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణ రెడ్డి శుక్రవారం రోజు పరామర్శించారు. గూగూడు నారాయణ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణ రెడ్డి భరోసా కల్పించారు. అధైర్యం వద్దని, అండగా ఉంటానని తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు జానగాని శంకర్, పల్లె భాస్కర్ రెడ్డి, వేదాంతం మోహన్, భాస్కర్ నాయుడు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి..!!

జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి/**నవంబర్ 01(జనం రిపోర్టర్):** కొడంగల్ నియోజకవర్గం లోని పర్సాపూర్ అస్లాబాద్ లో శుక్రవారం నాడు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సిక్త పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ లింగ నాయక్ మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా కొడంగల్ మండలం పర్సాపూర్, హస్లాబాద్ గ్రామాలలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ , తహసిల్దార్ విజయ్ లతో కలిసి క్షేత్ర స్థాయిలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పర్యవేక్షి సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆమే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అందించే ప్రక్రియ కాబట్టి ప్రొఫార్మాను క్షుణ్ణంగా చదివి ఎలాంటి తప్పులు లేకుండా వివరాలను పొందుపరచాలని ఆమే సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని ఆమే తెలిపారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి వివరాలను సేకరించాలని ఆమె తెలిపారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లు దుద్యాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించారు. సర్వేలో చేపట్టాల్సిన వివిధ అంశాలను ఎన్యుమరేటర్లకు సూచించారు.



# మోదీపై కాంగ్రెస్ యుద్ధం దేనికోసం..

పేదల అభ్యున్నతికి రాత్రింబవళ్లు కష్టపడుతున్నందుకా?

6 గ్యారంటీలపై రేవంత్ రెడ్డి పాదయాత్ర చేసే దమ్ముందా?

గత 10 ఏళ్ల పాలనలో బీఆర్ఎస్ చేసిన తప్పులను ఒప్పుకునే దమ్ముందా?

కాంగ్రెస్,బీఆర్ఎస్ దొందూ దొందేలి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార



కరీంనగర్ **/నవంబర్ 01(జనం రిపోర్టర్):** మూసీ పునరుజ్జీవంపైన సీఎం పాదయాత్ర చేస్తానంటున్నడు.ఇప్పుడేమో కేటీర్ కూడా రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తాడట.ఈ రెండు పార్టీలు ఒక్కటే కదా? 6 గ్యారంటీల పేరుతో ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చాక మోసం చేసిన రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ దైతే, గత 10 ఏళ్ల పాలనలో ప్రజలను అడుగడుగునా మోసం చేసిన ట్విట్టర్ టిల్లు ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ ది. మీ ఇద్దరూ చేయాల్సింది పాదయాత్ర కాదు. మోకాళ్ల యాత్ర.” అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని చెప్పిన బండి సంజయ్ ‘ఇద్దరూ కలిసి అటు నుండి ఒకరు ఇటు నుండి ఇంకొకరు పాదయాత్ర చేసుకోండి. ఆ తరువాత మీరిద్దరూ కలిసి బహిరంగ సభ పెట్టుకుని రాహుల్ గాంధీ, కేసీఆర్ లను పిలుచుకోండి.”అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి చేతనైతే 6 గ్యారంటీలపై పాదయాత్ర చేయాలని సవాల్ విసిరారు.స్థానిక నేతలతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడాడుతూ....ఎన్నికలకు ముందే రాజకీయాలు. ఆ తరువాత అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నా. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో అందరితో కలిసి పనిచేసేందుకు యత్నిస్తున్నా. గత ప్రభుత్వం ఎంత మూర?ంగా ఆలోచించిందో తెలిసింది. అభివృద్ధి విషయంలో మేం సహకరిస్తామని చెప్పినా చేయలేదు.

కాంగ్రెస్,బీఆర్ఎస్ దొందూ దొందేలి

రెండు పార్టీలు ఒక్కటే కదా? ఇద్దరూ కలిసి అటు నుండి ఒకరు, ఇటు నుండి ఇంకొకరు పాదయాత్ర చేసుకోండి. కలిసే బహిరంగ సభ పెట్టుకుని కేసీఆర్ ను, సోనియాగాంధీని పిలుచుకోండి. గత 10 ఏళ్లలో ప్రజలను ఏ విధంగా మోసం చేశామో, అవినీతికి పాల్పడ్డామో బీఆర్ఎస్ నేతలు చెప్పుకోండి. 6 గ్యారంటీలపై ప్రజలను చేసి గద్దెనెక్కినంక వాటిని అమలు చేయకుండా మోసం చేస్తున్న విషయాన్ని కాంగ్రెస్ నేతలు చెప్పుకోండి. సిగ్గుండాలే. మీరు చేయాల్సింది పాదయాత్ర కాదు.. రెండు పార్టీల నేతలు మోకాళ్ల యాత్ర చేయాలి.బీఆర్ఎస్ హయాంలో నేను పాదయాత్ర చేస్తే మాపై దాడి చేయించింది బీఆర్ఎస్ గూండాలు కదా? ప్రజలు తిరగబడితే ఆనాడు తోక ముడిచారు. అట్లాంటి మీరు ఏ ముఖం పెట్టుకుని పాదయాత్ర చేస్తారు? అసలు దేనికోసం పాదయాత్ర చేస్తున్నరు? రైతుల సమస్యలపై ఏనాడూ స్పందించలే. నిరుద్యోగులు, విద్యార్థులు, ప్రజా సమస్యలపై ఏనాడూ నోరే విప్పడం లేదు? ప్రధాన ప్రతిపక్షనేతగా ఉన్న కేసీఆర్ గత 6 నెలలుగా ఫాంహౌజ్ కే పరిమితమైండు. కుటుంబానికి ఆపదొస్తే తప్ప నోరు విప్పడు. మరి ఏ ముఖం పెట్టుకుని పాదయాత్ర చేస్తారు?మూసీపై పాదయాత్ర చేస్తానంటున్న రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలను అమలు చేశామని చెప్పుకుంటూ పాదయాత్ర చేసే దమ్ముందా? నిజంగా అట్లా చేస్తే ప్రజలే తిరగబడతరు. రైతు భరోసా ఇవ్వకుండా గోస పెడుతున్నరు. మహిళలకు తులం బంగారం, స్కూటీ, నెలనెలా రూ.2500లు ఇస్తానని మోసం చేసిండు. 6 గ్యారంటీల పేరుతో ఓట్లేయించుకుని నిలువునా మోసం చేసిండు. 2 లక్షల ఉద్యోగాలిస్తామని మోసం చేశారు. ఉద్యోగులకు 5 డీఏలు పెండింగ్ లో ఉన్నా ఇవ్వకుండా మోసం చేసిండు. ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వకుండా కాలేజీలు మూసివేసే పరిస్థితి ఉన్నా పట్టించుకోవడం లేదు. ఆచరణ సాధ్యంకాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... గద్దెనెక్కినంక చేతులెత్తేసి సిగ్గు లేకుండా పాదయాత్ర చేస్తానంటారా?

కాంగ్రెస్ ప్రభుత్వానివి అన్ని ఉట్టి పుకార్ ముచ్చట్లే

అసలు కాంగ్రెస్ వన్నీ ఉత్తి మాటలే. ఉత్తర కుమార ప్రగల్భాలే. వాళ్ల చేతలకు మాటలకు పొంతనే లేదు. దీపావళికి ముందే రాజకీయ బాంబులు పేలుతాయన్నరు. పండుగనాడు అందరి ఇండ్లలో పటాకులు పేలినయ్ కానీ... కాంగ్రెసోళ్ల రాజకీయ బాంబు మాత్రం పేలలే. తుస్సుమంది. ఎందుకంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలూ ఒక్కటే. కలిసి డ్రామాలాడుతున్నయ్. కేసీఆర్ కుటుంబం చేసిన అవినీతి, అక్రమాలు, అరాచకలపై పైకి విచారణ చేసి బొక్కలో వేస్తమని ప్రకటనలిస్తరు..కాళేశ్వరం, ధరణి, గొర్రెల స్కాం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ విచారణలో కేసీఆర్ కుటుంబం దోషులని మాట్లాడతరు. దీపావళికి ముందే రాజకీయ బాంబులు పేలుతయంటరు. బీఆర్ఎస్ పెద్దలు అరెస్ట్ కాబోతున్నరని ప్రభుత్వంలో ఉన్నోళ్లే బహిరంగంగానే మాట్లాడతరు. కానీ అరెస్టులు కాదు కదా.... కనీసం నోటీసులు కూడా ఇవ్వలేకపోయారు.6 గ్యారంటీలను అమలు చేయకుండా, అవినీతికి పాల్పడ్డ కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేయకుండా మూసీ పునరుజ్జీవం పేరుతో కాంగ్రెస్ నేతలు డ్రామాలాడుతున్నరు. రూ.లక్షన్నర కోట్లు దోచుకునే కుట్రకు తెరదీస్తున్నరు. వీటిపై మేం నిలదీస్తుంటే... మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించి రాహుల్ గాంధీని ప్రధాని చేసేందుకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ నుండే యుద్ధం ప్రారంభించిందని అనడం సిగ్గు చేటు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం కల్ల. ప్రధాని కాలేడనే విషయం రాహుల్ కు కూడా తెలుసు. ప్రజలకు ఇంకా బాగా తెలుసు. యుద్ధం సంగతి తరువాత... యుద్ధ ప్రాతిపదికన ప్రజలకిచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి మీ సత్తా చూపండి అని ఆయన అన్నారు.



# కుమార్ జన్మదిన వేడుకలు



హసన్ పర్తి మండలం/నవంబర్ 01(జనం రిపోర్టర్): .గ్రేటర్ వరంగల్ పరిధి రెండవ డివిజన్ వంగపహాడ్ కు చెందిన %ఎ%3 ఛానల్ ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణిపాక కుమార్ జన్మదిన వేడుకలను గ్రేటర్ వరంగల్ పరిధి మూడవ డివిజన్ ఆరేపల్లి లో సీనియర్ జర్నలిస్టు లు, %ఎ+% 24 న్యూస్ ఛానల్ చైర్మన్ కాసగాని వేణు గౌడ్, హసన్పర్తి మన తెలంగాణ, జర్నలిస్ట్ నద్దునూరి బాబు, ఫ్రేమ్ వన్ న్యూస్ ఛానల్ జర్నలిస్ట్ ఖాదర్ పాష , ఆరెపల్లి బేకరీ నిర్వాహకులు సంపత్ లు కలిసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిపాక కుమార్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు అనంతరం. %ఎ+% 24 న్యూస్ ఛానల్ చైర్మన్ వేణు గౌడ్ మాట్లాడుతూ.. గణిపాక కుమార్ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మూరి వెంకటలక్ష్మి కి డాక్టరేట్ ప్రధానం...



పొన్నూరు /నవంబర్ 01(జనం రిపోర్టర్): గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణానికి చెందిన కోమ్మూరి వెంకటలక్ష్మి కి ఇంగ్లీషు సబ్జెక్టులో కేఎల్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకమైన డాక్టరేట్ ప్రధానం చేశారు. “”ఏ స్టడీ ఆన్ డిమోస్ఫిరిక్ థిస్ ఇస్ ఇన్ భారతిముఖర్జీస్ సెలెక్ట్ నావెల్స్””అను అంశమునందు రీసెర్చ్ చేసినందుకుగాను పీహెచ్డీ ప్రధానం చేసినట్లు ఆమె శుక్రవారం మీడియాకు తెలిపారు. ప్రొఫెసర్ సోఫియా ఆధ్వర్యంలో పరిశోధన పత్రాలను సమర్పించినట్లు పేర్కొన్నారు. గత 14 సంవత్సరాలుగా ఆర్.వి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజీలో సహాయ ఉపన్యాసకురాలుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో పాటు పట్టణ ప్రముఖులు వెంకటలక్ష్మి ని అభినందించారు.

## మల్టీ బ్రాండ్ ఆర్ ఓ వాటర్ ప్యూరిఫైర్ షోరూం ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



హసన్ పర్తి /నవంబర్ 01(జనం రిపోర్టర్): హనుమకొండ ఎక్సైజ్ కాలనీ రైతు బజార్ ఎదురుగా (సుజల వాటర్ సొల్యూషన్, నిర్వాహకులు కీర్తి రాధిక రఘు) మల్టీ బ్రాండ్ ఆర్ ఓ వాటర్ ప్యూరిఫైర్ షోరూం,ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయంకృషితో స్వశక్తితో వివిధ రంగాలను ఎంచుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు,బంధువులు, స్నేహితులు, కీర్తిరాధిక, రఘు, రిశోన్, సునయన్, దీపిక రెడ్డి రవి రణధీర్ రెడ్డి, శ్రీకాంత్ సాయి రాకేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతమైన సమాజ నిర్మాతలు గురువులు

### వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ “వడ్ల నందు..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ధరూర్ /నవంబర్ 01(జనం రిపోర్టర్): పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ధారూర్ మండల కేంద్రం స్టార్ ఫంక్షన్ హల్ లో ఎల్. ఎఫ్. ఎల్ ప్రధానోపాధ్యాయులు ఎంపిపిఎస్ నాగసముందర్ మోహన్ రెడ్డి పదవి విరమణ అభినందన సభ కార్యక్రమానికి ప్రముఖులతో కలిసి హాజరై మోహన్ రెడ్డి ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ “వడ్ల నందు”, సోసైటీ వైస్ చైర్మన్ రాజు నాయక్, ధారూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శ్రీకాంత్ రెడ్డి, శరణరెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గ్యార్మి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల



పొన్నూరు /నవంబర్ 01(జనం రిపోర్టర్): గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని కారు స్టాండ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శు క్రవారం గ్యార్మీ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ,సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యార్మి పవిత్రతను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అయిదు రోజుల పండుగ..



దీపావళిని సాంప్రదాయకంగా ఐదు రోజుల పండుగ అంటారు. ధన్వంతరీ త్రయోదశి, నరక చతుర్దశి, దీపావళి, బలి పాడ్యమి, యమద్వితీయ అనే పండుగలు వరుసగా వస్తుండటంతో దీన్ని అయిదు రోజుల పండుగగా భావిస్తుంటారు. ధన త్రయోదశి పేరిట బంగారం కొనడం భారతీయులకు చాలా కాలంగా అలవాటు. దీపావళితో ముడిపడి ఉన్న పండుగలు అటు ఉత్తరాదిలోనూ, ఇటు దక్షిణాదిలోనూ జరుపుకోవడం విశేషం. వీటి వివరాలు తెలుసుకుందాం.

### ధన్వంతరీ త్రయోదశి

వాడుకలో ధన త్రయోదశి అని పిలుస్తారు. ఆ రోజున బంగారం కొనాలనే ఆశ పడుతుంటాం! కానీ ఆరోజు ‘ఆయుర్వేదానికి, ఆరోగ్యానికి మూల పురుషుడు శ్రీమన్నారాయణ స్వరూపుడు అయిన ‘ధన్వంతరీ భగవాన్’ జయంతి. పాల సముద్రం చిలికిన సమయంలో చేతిలో అమృత భాండముతో అవతరించాడు ధన్వంతరి.

### నరక చతుర్దశి..

నరక యాతనల నుండి రక్షించమని యముడి ప్రీతి కోసం పితృదేవతల ప్రీతి కోసం ముందు దక్షిణ దిశలో దీపాన్ని వెలిగించి మిగతా అన్ని దీపాలను వెలిగించాలి. నరకుడు చనిపోయిన రోజు కూడా ఇదే రోజు ప్రాగ్జోతీషపురం (నేటి అస్సాం)ను పాలించే ‘నరకుడు’ నరరూప రాక్షసుడు దేవీ ఉపాసకుడు కానీ దేవిని వామాచారంలో క్షుద్రపూజలు చేసి అనేక అద్భుత శక్తుల సంపాదించి దేవతలను కూడా ఓడించాడు. వాడు ప్రతీ అమావాస్య- పౌర్ణమికి నవ యవ్వన రాచ కన్యలను దేవికి బలి ఇచ్చేవాడు, కాముకత్వంతో అనుభవించేవాడు. నరకుని చెరసాలలో వేలాది అందమైన మహిళలు (రాచకన్యలు) బందీ లుగా వుండేవారు. ఆది వరాహమూర్తికి - భూదేవికి కలిగిన సంతానమే ఈ నరకుడు తామస ప్రవృత్తితో జనించాడు. శ్రీకృష్ణ భగవానుడు - సత్యభామ (భూదేవీ అవతారం)తో కలసి గరుడారూఢుడై వచ్చి శక్తి ఉపాసకుడైన నరకుని, శక్తి (సత్యభామ) సహకారంతో సంహరించాడు. నరకుని పీడ విరగడైంది కావున ఇది ‘నరక చతుర్దశి’.

### దీపావళి..

రావణ సంహారం తర్వాత సీతారాములు అయోధ్యకు వచ్చిన శు భ సందర్భంగా దీపావళి జరుపుకోవడం, నరకుని బాధల నుండి విముక్తి లభించిన ఆనం దంలో దీపావళిని జరుపుకోవటం అనాదిగా వస్తున్న ఆచారం. దీపం - లక్ష్మీ స్వరూపం - ఐశ్వర్య స్వరూ పం - జ్ఞాన స్వరూపం అందుకే మనం దీపావళీ రోజు లక్ష్మీపూజలు చేస్తాం. వ్యాపారస్తులు కొత్త లెక్కలు రాసుకుంటారు.

### బలిపాడ్యమి

వామనావతారంలో శ్రీమన్నారాయణుడు బలి చక్రవర్తిని ‘మూడు అడుగుల’ నేలను దానమడిగాడు. వామన వటువుకు దానమిచ్చాడు బలి. ‘ఇంతింతైవటుడింతై నభోరాశిపైనల్లంతై’ అన్నట్లుగా ఒక పాదంతో భూమిని, ఇంకో పాదంతో ఆకాశాన్ని ఆక్రమించిన ‘త్రివిక్రముడు’ వేరొక పాదంతో బలిని పాతాళానికి అణిచాడు. సంవత్సరానికి ఒకసారి బలి పాడ్యమి రోజున బలి భూలోకానికి వచ్చి ఇక్కడి దీపకాంతులను చూసి మనమంతా సుఖశాంతులతో ఉండాలని ఆశీర్వదించి వెళతాడట ఇదీ ఆయనకు వామనుడిచ్చిన వరం.

### యమ ద్వితీయ

సూర్య భగవానునికి యముడు - శనిదేవుడు ఇద్దరు పుత్రులు.. యమున అనే ఒక పుత్రిక కలదు. యముడు - యమున ఇద్దరూ అన్నా చెల్లెలు కదా! జీవులను ఆయువు మూడిన తర్వాత తన యమపాశంతో ఈడ్చుక వచ్చి వారి వారి కర్మానుసారం వారి వారికి తగిన శిక్షలు విధించే పనిలో పడి పాపం చెల్లెలింటికి వెళ్లటం లేదు యముడు. చెల్లి బతిమాలింది.. ఒకసారి మా ఇంటికి రా అన్నయ్యా అని.. చెల్లెలు కార్తీక శుద్ధ విదియ, మంగళవారం రోజు తీరిక చేసుకుని తన చెల్లెలింటికి వెళ్లి హాయిగా కొద్ది సేపు ఉండి భోజనం చేసి వచ్చాడు యముడు. చెల్లెలైన యమున అన్నయ్యను ఒక వరం అడిగింది. ఎవరైతే ఈ రోజు చెల్లెలింటికి వెళ్లి చెల్లెలికి కట్నం కానుకలిచ్చి వాళ్లింట్లో భోజనం చేసి వస్తారో వారికి యముని బాధలు లేకుండా చేయి అని అడిగింది. ఈ యమునమ్మనే యమునా నది. కృష్ణుని భక్తురాలు. భగినీ హస్తభోజనం అన్న పేరుతో ఉత్తర భారతంలో ఈ పండుగ ఇప్పటికీ జరుపుకుంటారు.

# నెహ్రూ కన్న కల... బాలల చిత్రోత్సవం



తెలంగాణ ప్రభుత్వం గత పదేళ్లుగా పట్టించుకోని నంది అవార్డుల్లో మార్పులు చేర్పులు చేసి ‘గద్దర్’ అవార్డుల పేర ఇవి పునరుద్ధరించాలని ఆలోచిస్తున్నట్టు తెలుస్తున్నది. ఇది మంచి పరిణామం. అయితే కేవలం అవార్డులు, రివార్డులే కాకుండా గతంలో ఉన్న చలన చిత్రోత్సవాల గురించి కూడా ప్రభుత్వం ఆలోచిస్తే, తిరిగి పునరుద్ధరిస్తే మన రాష్ట్రంలో మంచి సినిమా వాతావరణం ఏర్పాటవుతుంది. ఆ దిశలో బాలల చిత్రోత్సవాల గురించీ ఆలోచించాలి. జవహర్ లాల్ నెహ్రూ కలలుగన్న బాలల ప్రపంచాన్ని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేయాలి. ఒక రకంగా అది ప్రభుత్వ బాధ్యత కూడా. నెహ్రూ ఎస్.కె.పాటిల్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిటీ సూచనల ఆధారంగా ‘చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటీ ఆఫ్ ఇండియా’ 1955లో ఏర్పడింది. పండిత్ హృదయనాథ్ కుంజు అధ్యక్షుడిగా ఏర్పాటయిన ఈ సంస్థ తన మొదటి సినిమాగా కేదార్ శర్మ దర్శకత్వంలో ‘జల దీప్’ నిర్మించింది. ఈ సొసైటీ ఏర్పాటు కోసం ఆ రోజుల్లోనే నెహ్రూ 5 లక్షల రూపాయల్ని సీడ్ మనీగా ఏర్పాటు చేశారు. కేదార్ శర్మను విదేశాలకు శిక్షణ కోసం పంపించడం మేరి వీల్డ్ లాంటి ప్రముఖ దర్శకుడిని విదేశాల నుంచి రప్పించి మనదేశంలో పిల్లల సినిమాల నిర్మాణం విషయంలో శిక్షణా కార్యక్రమాలో ఏర్పాటు చేయడం జరిగింది.

### మరుసటి రోజే మర్చిపోతాం..

మనకు నవంబర్ నెల వచ్చిందంటే చాలు నెహ్రూ గారి జయంతి.. బాలల దినోత్సవం గుర్తొస్తాయి. అప్పుడు అందరమూ పిల్లల గురించి మాట్లాడతాం. అటు ప్రభుత్వమూ ఇటు సంస్థలూ సభలు పెడతాయి. జెండాలు కడతాయి. పిల్లలకు మిఠాయిలు పంచుతాయి. అంతా గొప్ప గొప్ప మాటలు మాట్లాడతాం. పిల్లలను భావి భారత పౌరులు అంటాం. భవిష్యత్తు నిర్మాతలు అంటాం. మర్నాటికి మరిచిపోతాం. నిజాల్ని నిక్కచ్చిగా మాట్లాడుకుంటే పిల్లలంటే మనకు ఉండాల్సినంత పట్టింపు లేదు, ప్రేమ అసలే లేదు. ఇట్లా అంటే కొంచెం కష్టం అనిపించొచ్చు. కానీ అది నిజం. మనం కేవలం నవంబర్ రోజులలో మాత్రమే పిల్లల గురించి మాట్లాడతాం. కానీ వాళ్ల కోసం ఆలో చించం. ఏమీ చేయం. ప్రభుత్వాలూ పార్టీలూ ఏమీ చేయవు.

### మరుసటి రోజే మర్చిపోతాం..

మన దేశంలో ‘బాలల సినిమాల’దీ దారుణమైన పరిస్థితే. దాదాపు అన్ని భాషల నిర్మాతల్లోనూ పిల్లల సినిమాలు తీస్తే మార్కెట్ ఉండదు... ఏమొస్తుంది అనే భావనే. మలయాళం, బెంగాలీ లాంటి కొన్ని భాషల్లో వేళ్ల మీద లెక్కించే కొన్ని మంచి సినిమాలు మాత్రం తీశారు. ఇక ముంబైలోని బాలల చిత్ర సమితి (CHILDREN FILM SOCIETY OF INDIA) నిర్మించిన వందలాది పిల్లల సినిమాలు ప్రదర్శనకు నోచుకోకుండా ముంబైలో పడి వున్నాయి. చిల్డ్రన్ ఫిలిం సొసైటీ ఆక్టివ్‌గా వున్నప్పుడు ముఖ్యంగా కేదార్ శర్మ, భీమసేన్, జయాబచ్చన్, సాయి పరంజపే, గుల్జార్ తదితరులు దానితో ఉన్నప్పుడు ఎన్నో గొప్ప సినిమాలు వచ్చాయి. పోట్లీ బాబా, జంగల్ బుక్, ముజ్సే దోస్తీ కరోగే, లావణ్య ప్రీతీ, ఇట్లా ఎన్నో ఎన్నో సినిమాలు వచ్చాయి.

### శాశ్వత వేదిక ఏదీ?

బాలల కోసం సినిమాలు నిర్మించడం, నిర్మాతలకు ఆర్థికంగా సహాయం చేయడం, రెండేండ్లకోసారి అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలు నిర్వహించడం ఈ సంస్థ ప్రధాన కర్తవ్యాలు. అందులో భాగంగానే దేశంలోని వివిధ నగరాల్లో 1979 నుంచి అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్ని నిర్వహిస్తూ వస్తున్నది. మొదటిసారిగా 1995లో మన హైదరాబాద్‌లో అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవాలు నిర్వహించారు. తర్వాత 1999లో మరోసారి నిర్వహించారు. అనంతరం బాలల చిత్రోత్సవాలకు ఒక శాశ్వత వేదిక వుండాలని హైదరాబాద్‌ని ప్రతిపాదించారు. అప్పటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం ఇతోధిక సహకారం అందించడానికి ముందుకు వచ్చింది. అంతేకాదు రాష్ట్రంలో నిర్మించే బాలల చిత్రాలకు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నట్టు ప్రకటించింది. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు సాధిస్తే గొప్ప నగదు బహుమతులు ఇస్తామని ప్రకటించింది. చిల్డ్రన్ ఫిలిం సొసైటీకి భూమి ఇస్తా మని అందులో శాశ్వత కార్యాలయం, ప్రత్యేక థియేటర్లు నిర్మించుకోవాలని సూచించింది.

### టూరింగ్ ఫెస్టివల్ గానే చిత్రోత్సవం

అయితే ఇదంతా ప్రకటనల ఆర్భాటమే తప్ప అవేవీ అప్పుడు సాకారం కాలేదు. ఇప్పటికీ కాలేదు. భూమి ఇచ్చినట్టే ఇచ్చారు కానీ ఆధీనం చేయలేదు. తెలంగాణా ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అదేమీ జరగలేదు. ఇంతలో కేసులు వగైరాలతో అది మూల బడింది. ఇప్పుడా భూమి వుందో అన్యా క్రాంతం అయిందో ఎవరికీ పట్టింపు లేదు. ఇప్పటికీ శాశ్వత వేదికకు ఎలాంటి ప్రయ త్నాలూ జరగలేదు. అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవం హైదరాబాద్‌లో టూరిం గ్ ఫెస్టివల్‌గానే మిగిలిపోయింది. చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటీ అధికారులు రెండేండ్లకోసారి హైదరాబాద్ వచ్చి ఏదో అంతర్జాతీయ చలన చిత్రోత్సవం నిర్వహించాం అనిపించి అది అయిపోగానే పెట్టె బేడా సర్దుకుని వెళ్లిపోయే వాళ్లు. ఇప్పుడు అదీ లేదు.

### పల్లెల్లో బాలలకూ చిత్రోత్సవాలు..

సినిమాను పిల్లల కోసం ప్రత్యేకంగా నిర్మించి వారికి అందించాల్సిన అవసరం ఉన్నది. దానికి ఇరాన్ లాంటి దేశాల పిల్లల చిత్రాల్ని ప్రేరణగా తీసుకోవాలి. బాలల చిత్రోత్సవాలు మహానగరాలకు, పట్టణాలకు పరిమితం చేయకుండా పల్లెల్లో వుండే బాలలకూ ప్రదర్శించగలిగితే గొప్పగా వుంటుంది. దానికి జిల్లాల స్థాయిలో నిర్వాహక కమిటీలు ఏర్పాటు చేసి, ఎప్పుడో రెండేండ్లకోసారి కాకుండా క్రమం తప్పకుండా ఉత్తమ బాలల చిత్రాల్ని అందించగలిగితే బాలలకు ఎంతో మేలు చేసినట్లు అవుతుంది.

### బాలల చిత్రాలకు గొప్ప వేదికగా తెలంగాణ

అంతర్జాతీయ స్థాయిలో ఇరాన్, రష్యాల నుంచి వచ్చిన పిల్లల సినిమాలు అద్భుతంగానూ, భావస్ఫోరకంగానూ వుంటాయి. అవి మొత్తం ప్రపంచాన్ని కట్టి పడేశాయి. ఇరాన్ సినిమాలకున్న నేపథ్యం మనకూ ఉన్నది. కావలసిందల్లా ఇరాన్‌లో లాగా ప్రభుత్వం తోడ్పాటును అందించాల్సి ఉన్నది. మన దర్శకులు కూడా రొడ్డకొట్టుడు నీతి బోధల సినిమాలు కాకుండా భిన్నంగా బాలల మన సుల్ని గెలుచుకునే సినిమాలు నిర్మించగలిగితే తెలంగాణ గొప్ప బాలల చిత్రాలకు వేదికయ్యే అవకాశం ఉన్నది. బాలల కోసం ప్రత్యేకంగా ఆలోచించాల్సి ఉంది. పిల్లల కోసం ఎవరయిన ఏ కొంత చేసినా భవిష్యత్తుకు ఎంతో చేసిన వాళ్లవుతారు.

# గుర్తింపునకు నోచని అదృశ్య యోధులు..



భారతదేశంలోని సందడిగా ఉండే నగరాలలోని నిశ్శబ్ద సందులలో, వ్యర్థాల్ని ఉత్పత్తి చేసేవారికి, సేకరించేవారికి మధ్య ఒక విచిత్రమైన సామరస్యం ఉంది. మనలో చాలా మంది మన ఇళ్లల్లో హాయిగా కూర్చుని, ఆహారాన్ని ఆర్డర్ చేస్తూ లేదా ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తుంటే, శ్రామికుల సైన్యం మాత్రం మన అవసరాల్ని చిత్తశుద్ధితో, శ్రద్ధగా నెరవేరుస్తున్నారు. వారే.. డెలివరీ బాయ్‌లు, రాగ్ పికర్‌లు. వీరు సమాజపు చివరి అంచులో పనిచేస్తున్న రెండు విభిన్న వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇందులో ఒక వర్గం వస్తువుల్ని మనకు చేరేలా చేస్తుంటే... మరో వర్గం వాటి నుండి మనం ఉత్పత్తి చేసే వ్యర్థాల నిర్వహణ బాధ్యతను తీసుకుంటోంది. వీరు లేని మన జీవితాలను ఒక్కసారి ఊహించుకోండి. ఒక బటన్ లేదా స్క్రీన్‌పై నొక్కిన ప్రతి క్లిక్ వెనుక, వారు మన అవసరాలను తీర్చడానికి గడియారంతో పోటీపడుతూ పరుగెత్తడం వంటివి మనకు కన్పిస్తాయి. ఇలా దేశంలో పట్టణ ఆర్థిక వ్యవస్థ ఈ గిగ్ వర్కర్లపై ఎక్కువగా ఆధారపడుతోంది, కానీ వారికి తగిన గుర్తింపు లభించడం లేదు. జొమాటో, స్విగ్గీ వంటి ప్లాట్‌ఫారమ్‌లు తమ కస్టమర్ల కోసం దాదాపు అరకోటి మందికి పైగా ఫుడ్ డెలివరీ సిబ్బందిని నియమించుకోగా, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ లాంటి వి ఈ-కామర్స్ డెలివరీ కంపెనీల్లో అంతకు మించిన సంఖ్యలో పని చేస్తున్నారు. ఈ వ్యక్తులలో చాలా మంది ఉన్నత విద్య డిగ్రీలను కలిగినవారు ఉన్నారు, అయినప్పటికీ నిరుద్యో గం అత్యధికంగా ఉండటంతో డ్రైవింగ్ లైసెన్స్, స్మార్ట్‌ఫోన్ కలిగి ఉండటం వంటి కనీస అర్హతలతో శీఘ్ర ఆదాయాల ఆకర్షణ డెలివరీ ఉద్యోగాల వేగవంతమైన పెరుగుదలకు దారితీసింది.

### పర్యావరణ వ్యవస్థలలో అంతర్భాగమైనప్పటికీ..

అయితే, డెలివరీ బాయ్‌ల జీవితాలు అంత తేలికగా లేవు. వారు తరచుగా సమయపాలన పాటిస్తూ, బిజీగా వీధుల్లో ప్రయాణిస్తూ, రోజుకు 12 గంటల కంటే ఎక్కువే పనిచేస్తున్నారు. మన సౌకర్యం, సంతృప్తి కోసం శారీరక, మానసిక ఆరోగ్య సవాళ్లను వీరు ఎదుర్కోవాల్సి వస్తోంది. కానీ వీరి పోరాటాలు పెద్దగా గుర్తింపునకు నోచుకోవడం లేదు. పైగా చాలా మంది చాలీచాలని జీతంతో జీవితాల్ని నెట్టుకొస్తున్నారు. ఇవి తరచుగా వారిని ఆర్థిక అభద్రత భావంలోకి నెట్టివేస్తుంటాయి. వారు తమకు తాము నిలదొక్కుకోవడానికి, వ్యవస్థలో మను గడ కోసం రోజువారీ పోరాటాన్ని చేస్తుంటారు. వారు అసంఘటితంగా దోపిడీకి గురవుతూ, తగిన గుర్తింపు లేకుండా బతుకులీడుస్తున్నారు. ఇక మరోవర్గం రాగ్‌పికర్లు. వీరు మనం వదిలిపెట్టిన వ్యర్థాలను సేకరిస్తూ దానితో ఏర్పడే గజిబిజిని శుభ్రం చేయడానికి అవిశ్రాంతంగా పనిచేస్తుంటారు. డెలివరీ బాయ్‌ల మాదిరిగానే, రాగ్‌పికర్‌లు భారతదేశంలోని పట్టణ, గ్రామీణ పర్యావరణ వ్యవస్థల్లో అంతర్భాగమైనప్పటికీ వీరు పెద్దగా గుర్తించబడని వర్గం. ఈ వర్గం చెత్త పోగుల్ని జల్లెడ పడుతూ, మన వ్యర్థాలు పర్యావరణాన్ని ముంచెత్తకుండా నిరోధిస్తారు. అయితే వీరందరూ తగిన భద్రత, రక్షణ లేకుండానే గణనీయమైన భాగాన్ని నిర్వహిస్తుంటారు. వీరి సంఖ్య దేశవ్యాప్తంగా 1.5 నుండి 4 మిలియన్లకు పైనే.. వ్యర్థాల్ని తగ్గించడంలో, వనరుల్ని పునరుద్ధరించడంలో పర్యావరణ పరిశు భ్రతను నిర్వహించడంలో వీరు కీలక పాత్ర పోషిస్తున్నారు.

### అదృశ్య భాగస్వామ్యం..

అయితే, ఈ రెండు వర్గాలు వారి అమూల్యమైన సహాయ సహకారాలు అందిస్తున్నప్పటికీ, వారు మాత్రం సమాజపుటంచులలో జీవనాన్ని కొనసాగిస్తున్నారు. అనారోగ్యం పాలు కావడం, వివక్ష, సామాజిక బహిష్కరణ వంటి వాటితో పోరాడుతున్నారు. ప్రమాదకర పదార్థాలకు ప్రతిరోజూ చేరువగా సంచరించడం వల్ల శ్వాసకోశ వ్యాధులు, ఇన్ఫెక్షన్లు వంటి అనారోగ్య పరిస్థితులకు దారితీస్తుంది. వ్యర్థాల నిర్వహణలో వారి పాత్ర కీలకమైనప్పటికీ, వారు తక్కువ స్థాయిలో గుర్తింపు, భద్రతను పొందుతున్నారన్నది నిష్టుర సత్యం. వ్యర్థాల బరువుతో కుంగిపోతున్న పట్టణ, పల్లె ప్రాంతాలలో వీరు తమదైన పనితీరుతో సాంత్వన సమకూర్చేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, వారు శ్రామిక శక్తిలో అత్యంత నిర్లక్ష్యం చేయబడిన విభాగాలలో ఒకటిగా మిగిలిపోయారు. ప్రభుత్వం, సమాజం రెండింటి నుండీ వారికి తగిన మద్దతు లభించడం లేదు. ఆర్థిక వ్యవస్థలోని అనధికారిక, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న ఈ రెండూ వర్గాలు కార్మిక రక్షణలు, సామాజిక భద్రతా ప్రయోజనాలు ప్రాథమిక చట్టపరమైన హక్కుల వంటి వాటికి దూరంగానే వుంటున్నా రు. వాతావరణ పరిస్థితులు, సెలవులు లేదా ఇతర సామాజిక అంశాలతో సంబంధం లేకుండా అవిశ్రాంతంగా వీరు పనిచేస్తూనే వుంటారు. వీరికి తగిన కార్మిక చట్టాలు వర్తించేలా చర్యలు తీసుకుంటే తప్ప దోపిడీకి గురవుతున్న వీరికి తగిన భద్రత లభించదనే చెప్పాలి.

### ఈ సైనికులను గౌరవించాలి..!

ఆకస్మిక తొలగింపునకు గురవుతున్నందున వీరికి ఉద్యోగ భద్రత కల్లే. ఇక రాగ్‌పికర్‌లైతే గుర్తింపునకు నోచుకోరు సరికదా, సమాజంలో వీరు బహిష్కృతులుగా పరిగణించబడుతున్నారు. శౌర్యం, త్యాగం, కృషి వంటి సంప్రదాయాల్ని గర్వించే మనదేశంలో, మనం సైనికులు, రైతులు, స్వాతంత్ర్య సమరయోధుల్ని గౌరవిస్తాం. అలాగే మన సమాజాన్ని నిలబెట్టే కొత్త తరహా సైనికులను కూడా మనం గుర్తించాల్సిన అవసరం వుంది. వీరు ఆధునిక భారతదేశానికి అపూర్వమైన హీరోలు.. వారు యూనిఫారాలు ధరించకపోవచ్చు, ఆయుధాలను కలిగి ఉండకపోవచ్చు, వారు ట్రాఫిక్, టైం, ఆకలి, ఆరోగ్యం వంటి ప్రమాదాలకు వ్యతిరేకంగా రోజూ పోరాడుతూనే ఉన్నారు. వారి సహకారాన్ని గుర్తించాల్సిన సమయం ఇది. మెరుగైన వేతనం, మెరుగైన పని పరిస్థితులతో పాటు ఇప్పటివరకూ సమాజం నిరాకరించిన గౌరవం గుర్తింపునకు ఈ కార్మికులు అర్హులు. వారు లేకుంటే, మన నగరాలు స్తంభించిపోతాయి. మన ఇళ్లు వ్యర్థాలతో పొంగిపొర్లుతాయి. వీరు భారతదేశ ముఖచిత్రంలో కన్పిం చని హీరోలు. ఈ కార్మికులు నిర్లక్ష్యానికి గురికాకుండా చూసుకోవడం అత్యంత కీలకం. వారు అవిశ్రాంతంగా పనిచేసే అంతర్గత సైనికులు.. వారికి మన కృతజ్ఞతే కాదు.. మన మద్దతుకు గుర్తింపునకు కూడా అర్హులేనన్న మాట అక్షర సత్యం.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com